జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 28 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 232 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:11 AM , సూర్యాస్తమయం : 05:55 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

**త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**

న్యూఢిల్లీ,అక్టోబర్27(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్

మిగతా1 2లో..

## అధికారిక గృహాల మరమ్మత్తులు

**సీటింగ్ 7నుంచి 12 లక్షలకు పెంపు**

**తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మిగతా 2లో..

# డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన



ప్రణాళిక రూపొందించాలని సీబీఐకి ఆదేశం

డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి

ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ,అక్టోబర్27(ప్రజాజ్యోతి): డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణన లోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా

మిగతా 2లో..

## సుప్రీం తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

**కేంద్రానికి సిఫార్సు చేసిన సీజేఐ గవాయ్**

న్యూఢిల్లీ,అక్టోబర్27(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు.

మిగతా 12లో..



# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

**10నుంచి 12శాతం వ్యయం తగ్గే అవకాశం**

ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశం చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ. 1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన

మిగతా 12లో..

# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

- సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్
- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



అమరావతి,అక్టోబర్27(ప్రజాజ్యోతి): మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం

మిగతా 12లో..

# మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

**వేధింపు మంత్రులను తొలగించండి**

**అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి?**

**కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి**

కరీంనగర్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి

మిగతా 2లో..



## రష్యా చమురు విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి

- ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కోవిధానం
- కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్



కౌలాలంపూర్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): రష్యా చమురు విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తప్పుబట్టారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కో దేశం పట్ల ఒక్కో విధంగా వ్యవహరిస్తుండడాన్ని తప్పుబట్టారు. 'సెలక్టివ్'గా నిబంధనలు వర్తింపజేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. నీతులు చెప్పేవారు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటూ ఆసియాన్ సదస్సులో ఆయన వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ట్రంప్ సర్కారు 25 శాతం సుంకం విధిస్తున్న సంగతి తెలిసిందే. చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అదే సమయంలో ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆసియాన్ సదస్సులో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోతో భేటీ

మిగతా 12లో..

## మద్దతు ధరలతో పంటల కొనుగోళ్లు

**కేంద్రమంత్రి చౌహాన్‌ను కోరిన తుమ్మల**

హైదరాబాద్, అక్టోబర్27(ప్రజాజ్యోతి): కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(సోమవారం) వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రైస్ సపోర్టు స్కీమ్ కింద పంటల కొనుగోలుకు వెంటనే

మిగతా 12లో..

## నేడు రైతునేస్తం కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్27(ప్రజాజ్యోతి): వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. ఈ మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు

మిగతా 12లో..

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

**బీజేపీ స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్**

**బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది**

**మేమూ కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం**

**బీఆర్ఎస్ హయాంలో గురుకులాల పురోగతి**

**కాంగ్రెస్ హయాంలో దిగజారిన పరిస్థితులు**

**ఇప్పటవరకు వందమంది విద్యార్థుల మృతి**

**అయినా స్పందించని సర్కార్: కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ. 4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది

మిగతా 2లో..



## హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

- దశాబ్దాల సమస్యకు వెంటనే పరిష్కారం
- హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం



హైదరాబాద్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపు తోందంటూ పలువురు తమ పనితీరును ప్రశంసిస్తున్నారని హైడ్రా స్పష్టం చేసింది. కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదని.. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపింది. సోమవారం ప్రజావాణికి 52 ఫిర్యాదులందాయని పేర్కొంది. త్వరితగతిన పరిష్కారం లభిస్తున్నందువల్లే ఫిర్యాదులు చేస్తున్నారని వివరించింది. చాలామంది బాహాటంగా ఫిర్యాదు చేస్తున్నారని.. మరి కొంత మంది తమ వివరాలు బయటపెట్టవద్దని అధికారులకు సూచిస్తున్నారని తెలిపింది. కూకట్‌పల్లిలోని హస్మత్‌పేట గ్రామంలో

మిగతా 2లో..

# సంపాదకీయం

## తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఏపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చుకున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరిగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోయింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

## రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

హైదరాబాద్,అక్టోబర్27(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు. కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు.

# మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్నీ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు



అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వానికి చెందాల్సిన 10 ఎకరాలు కబ్జా చేసేస్తున్నారంటూ తమకు ఫిర్యాదు అందిందని హైడ్రా స్పష్టం చేసింది. తూములు మూసేసి, అలుగులు ఎత్తు పెంచడంతో చెరువు పై భాగంలో ఉన్న భూములు, లే ఔట్‌లు నీట మునగుతున్నాయని కొంతమంది కంప్లైట్ చేసినట్లు తెలిపింది. మరికొంత మంది చెరువుల్లో మట్టి పోసి ఎకరాలకొద్దీ కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు వివరించింది. ఈ ఫిర్యాదులను కమిషనర్ రంగనాథ్ నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పారని తెలియజేసింది. శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సాగర్‌రోడ్డులో ఉన్న యశోదనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలిపేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రి మట్టిపోసి నింపుతున్నారని.. నంబరు ప్లేటు లేని వాహనాలను వినియోగిస్తున్నారని అక్కడి నిర్వాసితులు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువులోకూడా మట్టిపోసి.. భవన నిర్మాణాలు చేపడుతున్నారని.. అడ్డుకున్న తమపై దాడి చేయడమే కాకుండా.. స్థానిక పోలీసు స్టేషన్లో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు కంప్లైంట్ చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ మండలం, హస్మత్‌పేట్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఓల్డ్ బోయిన్‌పల్లి నివాసులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.

# డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ





సందర్భంగా సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది. ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

మొదటిపేజీ తరువాయి..

జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# అధికారిక గృహాల మరమ్మత్తులు

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్- బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారన్నీ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎంతో వృద్ధి సాధించాయని చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల స్థాయి దిగజారిందని విమర్శించారు. రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండిపడ్డారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది.

# సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి



- సిపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్
- విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్
- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన, విద్యార్థులను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన



**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలని రామ గుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమ వారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్‌లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్య క్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాల గురించి ఇందులో వివరించారు. అలాగే బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికా రులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవా లలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా కమిషనరేట్ హెడ్ క్వార్టర్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పోలీ సులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదని, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచే స్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో, సైబర్ నేరం జరగగానే 1930టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అం దిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి, హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమా దాలు జరుగుతున్నాయో తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరి గింది. బాలికలకు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించారు . గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సిఐ ప్రవీణ్ కుమార్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ఐలు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో ....
# మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయం ఉన్నట్టా ..లేనట్టా ...





**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచి ర్యాల జిల్లా కేంద్రం లో మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయం ఉన్నట్టా.. లేనట్టా తెలియక పాస్ పోర్ట్ తీసుకోవాలనుకుంటున్న ప్రజలు తిక మక పడుతు న్నారు. కొన్ని వారాలుగా మూసి ఉండటం, అక్కడ చెప్పేవారు లేక ఎవరిని అడగాలో తెలియక పరేషాన్ అవుతున్నారు. ఒక వేళ తాత్కాలికంగా మోసివేస్తే మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయాన్ని త్వరగా వినియోగం లోకి తేవాలని కోరుతున్నారు . వివరాల లోకి వెలితే...మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయాన్ని కొన్ని ఏళ్ల క్రితం మంచిర్యాల రైల్వే స్టేషన్ కు దగ్గర ప్రధాన తపాలా కార్యాలయముకు చెందిన ఒక చిన్న భవనంలో ఏర్పాటు చేసి పాస్ పోర్ట్ సేవలను కొనసాగి స్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేయకముందు కరీంనగర్ లేదా హైదరాబాద్‌లలో ఉన్న పాస్ పోర్టు కార్యాలయా లకు వెళ్లి అక్కడ పాస్ పోర్ట్ కోసం దర ఖాస్తులను ఇచ్చేవారు. కరీంనగర్ లేదా హైదరాబాద్‌లలో ఉన్న పాస్ పోర్టు కార్యాలయాలకు వెళ్లి రావడం ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు, ప్రజలకు దూర భారం అయినందున మంచిర్యాలలో కూడా ఈ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో ఎంతో సౌలభ్యగా మారింది. ప్రతిరోజు ఎంతోమంది పాస్ పోర్ట్ కోసం వచ్చి దరఖాస్తులు పెట్టి తీసుకున్నారు. ఈ కార్యాలయం పాత పురాతన భవనం కావడంతో గత రెండు మూడు నెలలుగా ప్రస్తుతం మరమ్మతులను కొనసాగించి పూర్తి చేశారు. తాత్కాలికంగా మరమ్మతుల కారణంగా ఇక్కాడే రోడ్డు పక్కన కొన్ని రోజులుగా ప్రస్తుతం మంచిర్యాల రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయ సేవలను మొబైల్ వ్యాన్‌లో ఈ సేవలను కొనసాగించారు. మొబైల్ వ్యాన్ వ్యాన్‌లో కెమెరా ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం వల్ల పాస్ పోర్ట్ కోసం వచ్చే వారికి ఇబ్బం దులు కలగలేదు. ప్రతిరోజు దాదాపు 40 మందికి పైగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించారు అప్తై ఇటీవల కురిసిన వర్షాలను సైతం లెక్క చేయకుండా ఇబ్బందులు కలిగినా వ్యాను వెనకాల వరుస క్రమంలో నిలబడడానికి పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పురుషులతో పాటు మహిళలు, కుటుంబ సభ్యులతో వచ్చి పాస్పోర్ట్ కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ మొబైల్ వ్యాన్ ద్వారా కూడా సేవలు జరుగడం లేదు . దాంతో పాస్ పోర్ట్ కావాలని అనుకుంటున్న ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరమ్మత్తులు పూర్తి అయిన మం చిర్యాల రైల్వే స్టేషన్ దగ్గర ప్రధాన తపాలా కార్యాల యము చిన్న భవనంలో ఏర్పాటు చేసి పాస్ పోర్ట్ కార్యాలయాన్ని చూసి వెళుతున్నారు. త్వరగా మంచి ర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యా లయం సేవలను త్వరగా మరమ్మత్తులు చేసి ఆగదిలో పూర్తిస్థాయిలో సేవలు అందేల చూడాలని ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# నిజాయతీగా ఉండటమే కాదు...అవినీతిని అడ్డుకోవాలి






**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** ప్రతీ ఒక్కరూ తాము నిజాయతీగా ఉండటమే కాక తమ చుట్టూ ఏవైన అవినీతి, అక్రమాలు జరుగుతుంటే వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని దేశ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం అని విజిలెన్స్ అనేది ఒక సమిష్టి బాధ్యత అని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న అన్నారు. సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమ వారం జరిగిన ప్రారంభ సమావేశంలో అయన మాట్ల డారు. దేశ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం అని దీనిని ఎదుర్కోవటం ప్రతీ పౌరుడి యొక్క బాధ్యత అన్నారు. సింగరేణి సంస్థలో అన్ని విభాగాలు, పారద ర్శకంగా అవినీతి రహితంగా ముందుకు సాగాలని, ఏదైనా అక్రమం లేదా అవినీతి, సింగరేణి ఆస్తుల అన్యాక్రాంతం వంటి విషయాలు దృష్టికి వచ్చినట్లయితే వాటిని అరికట్టడం కోసం విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. అక్రమాలను అరికట్టడంలో కార్మికులు, ఉద్యోగులు, అధికారులు తమ వంతుగా సహకారం అందించాలని, సహకారం అందించిన వారి సమాచా రాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ జాగరూకతతో వ్యవహరిస్తే అవినీతిరహిత భారతావని సాధ్యమేనని, భారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశం అనే స్వప్నాన్ని సహకారం చేసుకోగలరని తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్ర మంలో భాగంగా ముందుగా హైదరాబాద్ కార్యాలయం లోని ఉద్యోగులు, అధికారులతో కలిసి పౌరుల సత్య నిష్ఠ ప్రతిజ్ఞను సేకరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్, మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ జీఎం(ఈఅండ్ఎం) విశ్వనాథ రాజు, జీఎం(సివిల్) వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం

- బిఎస్పి రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, జిల్లా అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్
- బీసీ విశాల మహాధర్నా గోడపత్రుల ఆవిష్కరణ



**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్లు బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు అన్నారు . నవంబరు 1న విశాల మహా ధర్నా కోసం మంచిర్యాల జిల్లా కేంద్రం చార్వక ట్రస్ట్ హాలు నందు బీసీ విశాల మహాధర్నా గోడపత్రులను బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు .గోడపత్రుల ఆవిష్కరణ అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ, గతంలో 27 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధించడంలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, 42 శాతం బీసీ రిజర్వేషన్స్ బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, బీసీ రిజర్వేషన్స్ సాధనకై ఇందిరా పార్క్ వద్ద జరుగు విశాల మహా ధర్నాలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు . గోడపత్రుల ఆవిష్కరణలో ఇంకా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగాం శ్రీనివాస్, బాంసేపు నాయకులు శెట్టి శంకరయ్య, జిల్లా మహిళా నాయకురాలు శెట్టి ప్రవలిక, మంచిర్యాల జిల్లా నాయకులు మడిపల్లి రాములు, బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, కుమ్మరి కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు .

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ




**జన్నారం, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట లచ్చన్న ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 250 స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, మునుమందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ ఎర్ర ప్రవీణ్, లయన్ అనుముల రాజన్న, లయన్ శ్రీకాంత్ రెడ్డి, లయన్ అంజితరావు, లయన్ మల్యాల బాబు, లయన్ కొమురవెల్లి లచ్చన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఖానాపూర్ పట్టణ బస్టాండ్ ఏరియాలో విద్యుత్‌కు అంతరాయం

**ఖానాపూర్ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణ విద్యుత్ వినియోగదారులకు నేడు 28 మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా బస్టాండ్ ఏరియా, ఏఎంకే ఫంక్షన్ హాల్ ఏరియా, టవర్స్ కాలనీ బస్టాండ్కు చుట్టుపక్కల కాలనీ వాసులకు విద్యుత్ అంతరాయము ఉంటుందని విద్యుత్ అధికారి ఏ రామ్ సింగ్ తెలిపారు. బస్టాండ్ ఏరియా లోగల రెండు ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన లైన్లు ప్రాథమికరణ పనులు పూర్తికాగా మిగిలిన ట్రాన్స్ఫార్మర్లు, రెన్యువేషన్, ఆధునికరణ, పనులు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు రాబోవు రోజులలో ఎలాంటి అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఆధునీకరణ పనులు చేయడం జరుగుతుందని ప్రాంత వాసులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారి, ఎం.రాంసింగ్ ప్రకటనలో కోరుతున్నారు.

## దళారీ వ్యవస్థను రూపు మాపాలి సిపిఐ ఆత్మకూరి చిరంజీవి



**వాంకిడి,అక్టోబర్ 27(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలో సిపిఐ వాంకిడి మండల సమితి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరీ చిరంజీవి పాల్గొన్నారు ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పత్తి కొనుగోళ్ళు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇ కొనుగోళ్లను సిసిఐ ద్వారానే రైతుల నుండి ప్రత్యక్షంగా కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాపస్ కిషన్ అప్ పైనా రైతులకు అవగాహన లేదని చెప్పరు, దానిపై స్థానిక వ్యవసాయ అధికారులు దృష్టిసారించి ఇ కాపస్ కిషన్ యాప్ పైనా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు, అనుమతి లేకుండా పుట్ట గొడుగల్ల పుట్టుకొచ్చే దళారుల దుకాణాలు వెలిసి అక్రమంగా కోనుగోలు చెయ్యడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలియజేశారు, అనుమతి లేకుండా పత్తి కొనుగోలు చేసే దళారులు దుకాణాలపైన వ్యవసాయ అధికారులు కానీ మార్కెట్ కమిటీ అధికారులు దృష్టిపెట్టి దళారులపైన కట్టిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ ఆత్మకూరి చిరంజీవి.

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి..** మండల సీపీఐ మండల నాయకులు కొదురుపాక మహేష్ బాబు, వర్కోల్ రాకేష్, బావునే వికాస్, ఇటాన్కార్ తిరుపతి, దార్మీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ నుంచి పాదయాత్రతో శభరిమలకు భక్తుడు..

- సన్మానించి శోభాయాత్రను ప్రారంభించిన ఏబీఏపీ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్



**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప భక్తుడు బోడ రామకృష్ణ అయ్యప్ప మాల ధరించి మహా పాదయాత్ర ద్వారా శ్రీ భక్తాంజనేయ ఆలయం నుంఛి సోమవారం వెలుతుండగా యాత్రను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, రాష్ట్ర మీడియా ఇంచార్జి బాస్కరి రాజేశం, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి లు ప్రారంభించారు. ముందుగ ఆలయంలో వేద పండితులు కొమ్మెర విజయశర్మ పూజలను నిర్వహించారు. అనంతరం మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తుడు రామకృష్ణను శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం గురుస్వాములు శాలువాలతో ఘణంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు, 1400 కిలోమీటర్ల దూరంలోని శభరిమలకు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు . పంబా నదికి చేరి శభరిమల అయ్యప్ప స్వామిని 45వ రోజు అయ్యప్ప స్వామిని ధర్శించుకుంటారని, పాదయాత్ర చేస్తున్న భక్తులకు భగవంతుడు ఆరోగ్యం, శక్తి కల్పించి అయ్యప్ప స్వామి సన్నిదానంకు చేరుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమాల సత్యనారాయణ, దాసరి నవీణ్, జక్కెన రమేష్, బోడ రాజేష్, గంగాధర్, కేతిరెడ్డి భరత్రెడ్డి, కొండి రజినీకాంత్, ఎగ్గడి వినోద్ కుమార్, కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరవకూడదు....

ఎస్ఐ దుర్గం మహేందర్





**వాంకిడి, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్కపెల్లి గ్రామంలో 30 గిరి కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఎస్సై దుర్గం మహేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు భాగంగా గిరి పుత్రులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని, అదేవిధంగా ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు వారి త్యాగాన్ని స్మరించుకుంటూ, సమాజంలోని బలహీన వర్గాలకు సాయం చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆయన తెలిపారు, అదేవిధంగా పోలీసులు కేవలం చట్టం అమలు చేయడమే కాకుండా ప్రజల మధ్య సానుభూతిని పెంచే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలి

- మంచిర్యాల ప్రాంత సామాజిక ఉద్యమకారులు



**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచి ర్యాలలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మంచిర్యాల ప్రాంత సామాజిక ఉద్యమకారులు కోరారు. జిల్లా కలెక్టర్‌గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో మంచిర్యాల ప్రాంత సామాజిక ఉద్యమకారులు డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1848లో మహిళల కోసం మొదటి పాఠశాలను ఏర్పాటు చేసినప్పటి నుంఛి వారి జీవితాంతం సమాజం కోసం నిరంతరంగా పోరాటం చేశారన్నారు . నేడు జ్యోతిరావు సావిత్రి బాయి, పూలే విగ్రహం ఒక చైతన్యం, ఒక స్పూర్తి, ఒక జ్ఞానంగా భావిస్తున్నామని, కావున జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరునట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు యుగంధర్, సాయి సుందిల్ల, సంధ్యారాణి, నరేష్, వేముల కిరణ్, పాషా, ఇలటం కుమారస్వామి, రాకేష్, సూరారం సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డి,ఎల్,పి,ఓకు పంచాయతీ కార్మికులు, వేతనాలు చెల్లించాలని వినతి పత్రము...

- చింతల మానేపల్లిమండలం, డబ్బా గ్రామ పంచాయతీ సిబ్బంది....



**చింతలమానేపల్లి, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫా బాద్ జిల్లా పంచాయతీ అధికారికి పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి పత్రాన్ని అందజేశారు. సెప్టెంబర్ 2024 నుండి డిసెంబర్2024 వరకు పారిశుద్ధ కార్మికుల ఐదు నెలల వేతనాలు చెల్లించాలని, చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ కార్మికులు డిఎల్‌పిఓకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ పంచాయతీ కరోబారి రవీంద్రనాథ్ తో పాటు కార్మికులు గోలేటి నాగేష్ కిష్టయ్య జై రామ్ శ్రీనివాస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన...

- మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, 27, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సోమవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిశారు. కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసు పురోగతిపై బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి విన్నవించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 52 ఫిర్యాదులు




**గద్వాల అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి గురించి వస్తున్న వార్తలు అవాస్తవం

– ఎల్ఐసి దారులు ఎవరు భయపడవలసిన అవసరం లేదు

– ఎల్ఐసీ ఒక దీర్ఘకాలిక మదుపుదారుతన పెట్టుబడులకు ఎలాంటి ధోకా లేదు



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 27:** గద్వాల జిల్లా ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి రంగరావు మాట్లాడుతూ..గత రెండు మూడు రోజుల్లో నుండి ఎల్ఐసి ని మన దేశ ప్రధాన నరేంద్ర మోడీ అమ్ముతున్నాడని న్యూస్ పేపర్లో వార్తల్లో వస్తున్నాయి కానీ అలాంటివి ఏమీ లేదు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని చెప్పడం జరిగింది. ఒక నలుగురు గుడ్డి వాళ్లకి ఒక ఏనుగు తటస్థపడింది.అప్పుడు ఆ గుడ్డి వాళ్ళు సదరు ఏనుగుని ముట్టుకుంటారు స్పృశిస్తారు తోకను ముట్టుకున్నవాడేమో ఇది చీపురు కట్ట అనగా,కాలు ను పట్టుకున్నవాడు ఇది స్తంభము అనగా చెవిని పట్టుకున్నవాడు ఇది చాట అనగా దంతాన్ని పట్టుకున్నవాడు ఇది ఇనుప ఆయుధము అని అంటాడట.గౌతమ్ అదాని కంపెనీ లో ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ప్రభుత్వ నిర్దేశానుసారం కొంత మేర పెట్టుబడులు పెట్టింది అని వాషింగ్టన్ పోస్ట్ అనే పత్రిక కథనాన్ని ఉటంకిస్తూ భారతదేశంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఎల్ఐసి గురించి వ్యక్తపరుస్తున్న అంశాలు సరిగ్గా గుడ్డివాళ్ళు ఏనుగు పట్ల స్పందించిన విధంగానే ఉన్నది.కొన్ని మీడియా సంస్థలైతే అతి త్వరలో ఎల్.ఐ.సి మునుగిపోనున్నదని పాలసీదారులంతా గందరగోళంలో ఉన్నారని ఎప్పుడేమవుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని,ఇష్టారీతిన హెడ్డింగ్ లు పెట్టి బ్రేకింగ్ న్యూస్‌లు ప్రసారం చేశాయి.వాస్తవాలు సేకరించకుండా ఇలాంటి దుష్ప్రచారం ఖచ్చితంగా నష్టదాయకమే. వాషింగ్టన్ పోస్టు వెలువడిన మరుక్షణమే ఆదానీ సంస్థలో జరిగిన పెట్టుబడుల గురించి వివరణ ఇస్తూ ఎల్ఐసీ పత్రికా ప్రకటన జారీ చేసింది.ఈ పత్రికా ప్రకటన గురించిన అంశాలను విస్తారంగా ప్రచురించడంలో మీడియా విఫలమైంది. “ఎల్.ఐ.సి చట్టం:1938 సెక్షన్ 27ఎ ప్రకారం” మొత్తం నిధులలో 85% ప్రభుత్వ నిర్ధారిత గవర్నమెంట్ అప్రూడ్ సెక్యూరిటీలు మరియు బాండ్లలో పేట్టే నిబంధన ఉన్నది.అనగా మిగతా 15% వరకు నిధులను ఇతర మార్గాల్లో,మార్కెట్ అనుకూలతలను బట్టి పెట్టుబడులుగా పెట్టే వెసులుబాటు ఉన్నది.ఈ నిబంధనలను ఎల్ ఐ సీ ఎన్నడూ విస్మరించలేదు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ప్పటికీ ప్రైవేట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టకూడదన్న నిబంధన ఏమీ లేదు.అయితే ఎల్ఐసి పెట్టుబడులను నిర్దేశించడానికి సంస్థాగతంగా ఇన్వెస్ట్మెంట్ బోర్డు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అజమాయిషీ ఉంటుంది.అన్ని నిర్ణయాలూ బోర్డ్ అప్రూవల్ తోనే జరుగుతాయొఇ. వ్యక్తిగత పక్షపాత నిర్ణయాలు జరిగినట్టు గతంలోనూ ఎప్పుడు కూడా వెలువడలేదు. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమంటే స్టాక్ మార్కెట్లో పెట్టు బడులు పెట్టినా తర్వాత ఎల్ఐసి ఇప్పటి వరకు నామమాత్రమైన నష్టాన్ని కూడా చవి చూడలేదు. దీనికి ప్రధాన కారణం ఏమంటే ఎల్ఐసీ ఒక దీర్ఘకాలిక పెట్టుబడిదారు. అనగా మార్కెట్లో ఎన్ని ఒడిదుడుకులు ఏర్పడినా సుదీర్ఘ కాలంలో పెరుగుదల తథ్యము. అలాంటి పెరుగుదలను అనేక సందర్భాల్లో అనుభవించింది, లాభాలను ఆర్జించింది. ప్రభుత్వ పెద్దలనుండి ఆదేశాలు రావడం ద్వారా దానికి గాని లేదా మరే కంపెనీ గాని ఫండ్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగదు.సాధారణంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు ప్రభుత్వ పెద్దలనుండి సూచనప్రాయ సందేశాలు ప్రజలకు ఇచ్చినట్టుగానే కంపెనీలకు కూడా వస్తాయి.అలాంటి సందర్భంలో మార్కెట్లను స్థిరపర్చడానికి,మరియు కొన్ని కంపెనీల వాటాలు తక్కువ రేటుకు అందుబాటులో ఉన్న సందర్భంలో ఎల్ఐసి లాంటి సంస్థలు ముందుకొచ్చి వాటిని కొనుగోలు చేస్తాయి. తర్వాత కాలంలో రెట్లు పెరగడం ద్వారా సంస్థ లాభపడి పాలసీదార్లకు పెద్ద మొత్తంలో బోనస్‌లు చెల్లిస్తుంది.ఉదాహరణకు ఐడీబీఐ బ్యాంక్ లో పెట్టుబడులు పెట్టమని ప్రభుత్వం ఆదేశిస్తే, ఆ పని పూర్తి చేసింది.ఆ తర్వాత కొంతకాలం ఐడీబీఐ వాటా రేటు స్టాక్ మార్కెట్లో పడిపోయింది, కానీ ఇప్పుడు ఎల్ఐసి కొనుగోలు చేసిన రేటుకు ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఇలా గతంలో కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్,యూ టి ఐ,సత్యం కంప్యూటర్స్ వంటి వాటి రెట్లు మార్కెట్లో తక్కువ ధర పలుకుతున్నప్పుడు ఎల్ఐసీనే కాక అనేక ఇతర సంస్థలు కూడా వాటిని కొనుగోలు చేసి తాము లాభం పొందడమే కాక మార్కెట్‌లో స్థిరత్వాన్ని నెలకొల్పారు. అనగా స్టాక్ మార్కెట్లను స్థిరంగా ఉంచడానికి ఒక ప్రభుత్వరంగ సంస్థగాను మరియు చిన్న మొత్తాలను పొదుపులుగా సేకరించి పెట్టుబడులుగా మార్చే సంస్థగాను ఇలాంటి పని బాధ్యతాయుతంగా నెరవేరుస్తూ ఉన్నది. అంతే కాకుండా కొత్తగా మార్కెట్ లో నమోదవుతున్న కంపెనీ లను ప్రోత్సహించడానికి కూడా పరిమితులకు లోబడి ఎల్ఐసీ లాంటి సంస్థలు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ లో కూడా పెట్టుబడులు పెడుతూ ఉంటాయి.అందుచేత అదాని సంస్థలో ఎల్ఐసీ పెట్టినది పెట్టుబడులే గాని నిధుల బదలాయింపు కాదు.ఎల్ఐసి ఒక పటిష్ట ప్రభుత్వ రంగ సంస్థ. కేవలం 3.5% మాత్రమే వాటాలను స్టాక్ మార్కెట్లో విక్రయించింది. రానున్న రోజుల్లో మరో 10% వరకు వాటాలను మార్కెట్ లో ఉంచాలని, ఆ తదుపరి కాలంలో మొత్తంగా 25% వాటాలను మార్కెట్లో ఉంచాలనే సెబీ నిబంధనలు ఉన్నవి.ఇలా వాటాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగితే ప్రైవేట్ పెట్టుబడి పెరిగిపోతే,ఆ తరువాతి నిర్ణయాల్లో అధికారులపై ప్రభావం కచ్చితంగా ఉంటుంది.అలాంటప్పుడు ఎల్ఐసీ పెట్టుబడులకు ఇప్పుడున్న నిబంధనలు వర్తింపజేయడానికి కష్టం అవుతుంది.అందుచేతనే కాబోలు ఇన్సూరెన్స్ చట్ట సవరణలను సమూలంగా మార్పు చేయాలని, తద్వారా ఇప్పుడు ఏదైతే సెక్షన్ 27 ఏ పెట్టుబడులను నిర్దేశిస్తున్నదో,దానిని పూర్తిగా మార్చివేసి ఇష్టానుసారంగా ఇన్వెస్ట్మెంట్ చేసుకుని వెసులుబాటును కల్పించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి! అలాంటి ప్రయత్నాలన్నీ సఫలీకృతం అయినప్పుడు ప్రభుత్వం గానీ లేదా ప్రైవేట్ ప్రాబల్యంతో జరిగే నిర్ణయాలు ఎల్ఐసీ పెట్టుబడులను కచ్చితంగా ప్రభావితం చేస్తాయి.ఎల్ఐసీ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా ఉంది కాబట్టి ప్రస్తుతము తన నిధుల ఇన్వెస్ట్మెంట్ను నిబంధనలకు లోబడి పటిష్టంగా క్రమబద్ధీకరించబడిన కంపెనీలలో పెట్టుబడులు పెడుతున్నది.డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండో సారి అధ్యక్షుడైన తర్వాత యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్స్ యు.ఎస్.టి.ఆర్ ద్వారా భారత ఇన్సూరెన్స్ మార్కెట్ను నిర్దేశిస్తున్న ఐఆర్డిఏఐ కి సూచ నలు చేసే సాహసహం చేస్తుంది.ఇలా విదేశీ ఆర్థిక పెట్టుబడి ప్రాబల్యం పెరిగిన దరిమిలా స్వదేశంలో జరుగుతున్న పెట్టుబడులపై ఆరా తీస్తూ వాషింగ్టన్ పోస్టు సదరు కథనాన్ని ఆశ్రిత పెట్టుబడి బదలాయింపుగా ప్రచురించినట్లు మనకు అర్థమవుతోంది. అందుచేత మీడియా సంస్థలు గానీ ప్రభుత్వ రంగ ఉన్నతిని శ్లాఘించే మేధావులు గానీ దేశ అత్యున్నత సంస్థ ఎల్ఐసీ విధి విధానాలను లోతుగా అధ్యయనం చేకుండా ప్రచారంలో పెడితే ప్రజల్లో ముఖ్యంగా యువతలో గందరగోళం నెలకొని ప్రభుత్వరంగ ఉనికికే ప్రమాదంగా పరిణమిస్తోంది తప్ప లాభం చేకూరదు.పైగా ప్రైవేట్ కంపెనీలు ఇలాంటి అసంబద్ధ సమాచారాన్ని ప్రచారంలో పెట్టి తాము లాభపడ చూస్తాయి.ఇంతటి సూక్ష్మాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలి రంగారావు తెలిపారు.

# పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం “హుండీ లెక్కింపు”

**గద్వాల అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సోమవారం రోజున దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి,ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు,భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా ఇట్టి”హుండీ లెక్కింపు” కార్యక్రమం యందు 11 నెలలకు గాను నోట్ల ద్వారా రూ”10,25,075 రూపాయలు ఆదాయం,నాణెముల ద్వారా రూ”1,01,217 లు అక్షరాల ఆదాయం రాగా మొత్తం హుండీ ఆదాయం రూ”11,26,292లు ఆదాయం వచ్చినదని,ఇట్టి హుండీ లెక్కింపు యందు వెండి,బంగారం ఏమియు రాలేదనీ, గత సంవత్సరం హుండీ ఆదాయంతో పోల్చితే ప్రస్తుత సంవత్సరం రూ”1,47,070 లు ఎక్కువగా వచ్చిందని ఈఓ పురందర్ కుమార్ తెలిపారు.



# “ర్యాగింగ్ రాగాలు మళ్లీ మోగుతున్నాయా?”

– మహబూబ్ నగర్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో మళ్ళీ “పాత రాగం” మొదలైంది ..!?



**మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ మెడికల్ కాలేజీలో మళ్లీ ర్యాగింగ్ రాగాలు మొదలయ్యాయని వార్తలు వినిపిస్తున్నాయి. వైద్య విద్యా మందిరం కావాల్సిన ప్రాంగణం, సీనియర్ల “అహం ఆరాధన” వేదికగా మారడం బాధాకరం. మహబూబ్ నగర్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో మళ్ళీ “పాత రాగం” మొదలైంది ు పేరు ర్యాగింగ్! ఫ్రెషర్స్ భయంతో మూలుగుతుంటే, సీనియర్స్ మాత్రం “వెల్కమ్ ప్రోగ్రామ్” పేరుతో “విద్యా సాంప్రదాయం” కొనసాగిస్తున్నారట..! “మేము కూడా ఇలానే బాధపడ్డాం... మీరెందుకు సుఖపడాలి?” అనే గొప్ప సూత్రం పై కొత్త ర్యాగింగ్ సంస్కృతి పునాదులు వేసినట్లు కనిపిస్తోంది. క్లాసుల్లో పాఠాలు కాదు, హాస్టల్ గదుల్లో “కవితా పఠనం” పేరుతో గగ్గోలు వినిపిస్తున్నాయి. “ఒక పాట పాడు, లేనిచో నోటీసు రాయించేస్తాం” అని బెదిరించే సీనియర్లకు కాలేజీ యాజమాన్యం మాత్రం “అవును, విద్యార్థుల మధ్య బాండింగ్ కదా” అనే మౌనానుమతి ఇచ్చినట్లు ఉంది. ఫ్రెషర్లకు “స్వాగతం” పేరుతో మానసిక వేదన ఇవ్వడం, “మేము కూడా ఇదే అనుభవించాం” అని చెప్పడం కొత్త ట్రెండ్ కాదు ు కానీ విద్యా సంస్కృతి పై మాయని మచ్చ. క్లాసుల్లో పుస్తకాలు తెరవక ముందే, హాస్టల్ గదుల్లో “సీనియర్ లెక్చర్లు” మొదలవుతున్నాయి. సీనియర్లు కనబడితే తల దించుకుని ఒక్కొక్కళ్ళకీ నమస్తే సార్ నమస్తే మేడమ్ అంటూ మర్యాద ఇవ్వాలని చెప్పడం ఒక ఎత్తయితే “ఒక పాట పాడు”, “ఒక డాన్స్ చేయ్”, “సార్‌కి నమస్కారం చెప్పు” ు ఇవన్నీ సరదా పేరుతో పాలిటికల్ లెవెల్ పీడనగా మారుతున్నాయి. క్యాంపస్‌లో ర్యాగింగ్ ఫ్రీ జోన్ బోర్డులు ఉన్నా, వాస్తవం మాత్రం “ర్యాగింగ్ ఫుల్ జోన్” గా మారిపోయిందట.యాజమాన్యం స్పందన మాత్రం క్లాసిక్.. “మా దగ్గర ఎలాంటి ర్యాగింగ్ జరగడం లేదు, విద్యార్థులు బంధుత్వంగా కలిసిపోతున్నారు!”ఆ బంధుత్వం చూసి ఫ్రెషర్లు మాత్రం చెబుతున్నారు “ఇదేనా హిపోక్రటిక్ ఒతం తీసుకునే డాక్టర్ల ప్రాక్టీస్?” “డాక్టర్ అవ్వడానికి వచ్చాం%ొ% కానీ మొదటగా సైకాలజీ ట్రీట్మెంట్ అవసరం అవుతోంది!” అని వైద్యులు రేపు రోగిని ఓదార్చాలంటే, నేడు వైద్య విద్యార్థికి భరోసా కావాలి. కానీ ఇక్కడ భయంతో బతికే ఫ్రెషర్లు%ొ% తలదించుకునే యాజమాన్యం%ొ% మౌనం వహించే అధికారులు. ఈ ర్యాగింగ్ అనే వ్యాధి ఒక్క కాలేజీని కాదు, వైద్య వృత్తి విలువను క్రమంగా కురచ చేస్తోంది. ర్యాగింగ్‌కి మందు ఇవ్వకపోతే, అది మెడికల్ కాలేజీలను శాశ్వతంగా రోగులుగా మార్చేస్తుంది. సంస్కారం లేని సీనియర్ల చేతుల్లో, సమాజానికి వైద్యులు కాకుండా “వ్యాధులు” తయారవుతారు!

# ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు: ఎస్పీ దరావత్ జానకి

– మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో “యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం”




**మహబూబ్ నగర్ అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు అని ఎస్పీ దరావత్ జానకి హెచ్చరించారు. మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సోమవారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దరావత్ జానకి ఆధ్వర్యంలో “యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం”ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ “గత సంవత్సరం మీరు జూనియర్లుగా ఉన్నవారే కదా, ఇప్పుడు సీనియర్స్ అయినంత మాత్రాన కొత్తగా వచ్చిన విద్యార్థులను ర్యాగింగ్ చేయడం అనేది ఎంతవరకు సమంజసం? ర్యాగింగ్ ఒక సరదా కాదు అది నేరం (క్రైమ్). అలాంటి చర్యలతో మీ కెరీర్, భవిష్యత్తు రెండూ ప్రమాదంలో పడతాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీ చదువుకు సహకరిస్తారు, వారిని గర్వపడేలా ప్రవర్తించండి, చెడ్డపేరు తేకండి,” అని సూచించారు. ఎస్పీ విద్యార్థుల్లో పరస్పర గౌరవం, మానవతా దృక్పథం, స్నేహపూర్వక వాతావరణం కలగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒకరిని ఒకరు ఆదరించుకోవాలి కానీ భయపెట్టకూడదని స్పష్టం చేశారు. అనంతరం మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ “మీకు ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నారు అని తెలిసినా, లేదా మీరు బాధితుడిగా అనిపించినా, తక్షణమే మీ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీకి, మీ అధ్యాపకులకు లేదా నేరుగా ‘డయల్ 100’కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.” అని సూచించారు. అదేవిధంగా ర్యాగింగ్ బాధితుల గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది, ఎటువంటి భయం అవసరం లేదని చెప్పారు. ర్యాగింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు, అటువంటి నేరాలు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను కూడా దెబ్బతీస్తాయని వివరించారు. పోలీసులు, కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థుల రక్షణలో ఉంటారని, ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్కీడ్రాతో మద్యం దుకాణాల కేటాయింపు

– కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ – పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలోని 67 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన సోమవారం ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన టెండర్దారుల ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 67 మద్యం షాపులకు గాను మొత్తం (1518) దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాలకేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.ముందస్తు చర్యల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఫైరింగ్, అంబులెన్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

– జిల్లా కలెక్టర్ సంతోష్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ – పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు




**గద్వాల అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో లాటరీ పద్దతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది.నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ,నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు.జిల్లాలోని 34 మద్యం షాపులకు గాను మొత్తం 774 దరఖాస్తులు దాఖలయ్యాయి.ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ,వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు.లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ,పారదర్శకంగా డ్రా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు.జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి,ఇతర ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.వైన్ షాపుల కేటాయింపు వివరాలు:-గద్వాల్ మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ షాప్ నంబర్ 1కు జి.నవీన్ కుమార్ రెడ్డి,షాప్ నంబర్ 2కు కె.చరణ్ కుమార్,షాప్ నంబర్ 3కు బి.రాధమ్మ,షాప్ నంబర్ 4(గౌడ్ కేటగిరీ)కు శ్రీధర్ గౌడ్,షాప్ నంబర్ 5కు కురువ లక్ష్మన్న,షాప్ నంబర్ 6కు జే.జగన్ మోహన్ రెడ్డి,షాప్ నంబర్ 7 (ఎస్సీ కేటగిరీ)కు హెచ్.సురేష్,షాప్ నంబర్ 8కు సి.నరేష్ గౌడ్.అయిజ మునిసిపాలిటీ పరిధిలో షాప్ నంబర్ 1(ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న,షాప్ నంబర్ 2(ఎస్సీ కేటగిరీ)కి ఏ.తిప్పన్న,షాప్ నంబర్ 3 (గౌడ్ కేటగిరీ)కి పి.భాస్కర్ గౌడ్,షాప్ నంబర్ 4 (ఓపెన్ కేటగిరీ)కి పి.జయన్న గౌడ్,షాప్ నంబర్ 5 (ఓపెన్ కేటగిరీ)కి మంథా రేఖ మరియు షాప్ నంబర్ 6 (ఓపెన్ కేటగిరీ)కి పి.వీరన్న గౌడ్.మల్దకల్ గ్రామంలోని షాప్ నంబర్ 1(ఎస్సీ కేటగిరీ)కు గద్దం విజయ్ రాజు,షాప్ నంబర్ 2 (గౌడ్ కేటగిరీ)కు రాఘవేంద్ర గౌడ్. ధరూర్ గ్రామం/ చిన చింతరెవుల గ్రామంలోని షాప్ నంబర్ 1కు.వై. పద్మావతి,అదే గ్రామంలోని షాప్ నంబర్ 2కు పాచర్ల రామ్ గౌడ్.గట్టు గ్రామంలోని షాప్ నంబర్ 1కు టీ.శ్రీధర్ రెడ్డి,బల్గేరా గ్రామంలోని షాప్ నంబర్ 1కు గొల్ల నరేందర్ రెడ్డి.కలూర్ తిమ్మన్ దొడ్డి / నందిన్నె గ్రామంలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి.అలంపూర్ మునిసిపాలిటీ షాప్ నంబర్ 1కు మేక వెంకట్ రెడ్డి.వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ 1కు లగుసాని శ్రీ వరుధన్,షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు బి.మాధవ స్వామి.రాజోలి గ్రామంలోని షాప్ నంబర్ 1కు మండ్లం రామి రెడ్డి.ఉండవల్లి / పుల్లూరు పరిధిలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి,షాప్ నంబర్ 2కు దట్ల రాజా రామ మోహన రెడ్డి,షాప్ నంబర్ 3కు.ఎం. సుజాత,షాప్ నంబర్ 4కు ఏ.ఉపేందర్ యాదవ్. మానవపాడు గ్రామ పరిధిలోని షాప్ నంబర్ 1కు ఈ.చంద్రశేఖర్. షాప్ నంబర్ 2 (ఎస్సీ కేటగిరీ)కు ఎం.మనోజ్ కుమార్ ఎర్రవల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (గౌడ్ కేటగిరీ)కు ఈ.మల్లికార్జున గౌడ్,అదే గ్రామంలోని షాప్ నంబర్ 2 (ఓపెన్ కేటగిరీ)కు కురువ సుధాకర్ ,జింకలపల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 (ఓపెన్ కేటగిరీ)కు నక్క స్వామి

# సిపిఆర్, ప్రథమ చికిత్సా విధానాలపై అవగాహన సదస్సు"






**హసన్ పర్తి, అక్టోబర్-27 (ప్రజాజ్యోతి) :** ఎస్ఆర్ యూనివర్సిటీ వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శిబిరంలో భాగంగా ఈరోజు హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు "సిపిఆర్, ప్రథమ చికిత్సా విధానాలపై అవగాహన సదస్సు" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్ మార్గదర్శకత్వంలో, పైలెట్ దేవేందర్ సహకారంతో రోడ్డు ప్రమాదాలు, పాముకాటు, గుండె నొప్పి (చెస్ట్ పెయిన్), స్పృహ కోల్పోవడం వంటి అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ "రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారికి తక్షణం సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. స్పృహ కోల్పోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలో ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. సమయానికి సరైన ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణాలను రక్షించవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.రవీందర్ ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.సంపత్ సమక్షంలో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రథమ చికిత్సా పద్ధతులను ప్రత్యక్షంగా అభ్యసించారు.గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. శిబిరం ముగింపులో విద్యాసాగర్, దేవేందర్‌లకు సన్మానం చేశారు.

# రాకేష్ కిషోర్‌పై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలి

**– సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్ నీ అరెస్టు చేయాలి – నవంబర్ 1న చలో హైదరాబాద్**

**ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో అద్దూరి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుభంద సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మరియు ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది ఈ దాడి



న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ఎల్కతుర్తి మండలం నుండి ప్రతి గ్రామం నుండి బస్సులను ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో..ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల –కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ,వెల్లుర్తి సురేష్ ఎంఆర్పిఎస్ మండల నాయకులు,దామర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజుమాదిగ, చింతలపల్లి ఉపాధ్యక్షులు శనిగారపు వంశీ మాదిగ, అద్దూరి ప్రశాంత్,నారపాక రవీందర్,ఎర్రోళ్ల సతీష్ దాట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి
- ప్రతి ధాన్యం కేంద్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దు
- రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు
- తేమశాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని విక్రయించుకోవాలి
- ధాన్యాన్ని తూకం చేసిన 48 గంటలలో రైతులకు డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుంది





**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని మొట్టమొదటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండలంలోని కొలన్ పెల్లి, కొండూరు, జతురం తండా, రాయపర్తి, మైలారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి టెంకాయలను కొట్టి సోమవారం ప్రారంభించారు. అనంతరం మైలారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రమును మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యాన్ని తేమ లేకుండా విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు.

మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా తూకం వేసిన 48 గంటల లోపల రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని 17% లోపల తేమ ఉండేట్లుగా కేంద్రాలకు పంపించాలన్నారు. హార్వెస్టర్ యజమానులు డ్రైవర్లు ఆర్పిఎంను 18 నుంచి 20 లోపు పెట్టాలని తెలిపారు, తాలు లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించుకుని లబ్ధి పొం దాలని కోరారు. వరి ధాన్యానికి మద్దతు ధర 2389 ఇవ్వడం జరుగుతుంది అని రెండవ గ్రేడు ధాన్యానికి 2369 మద్దతు ధర ఇవ్వడం జరుగుతున్నదనే తెలిపారు. దేశంలోనే ఒకేసారి రుణమాఫీ చేసిన ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు రైతు పండించిన ధరకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. అనంతరం డిఆర్డిఓ రామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం విక్రయ కేంద్రాలలోనే విక్రయించుకొని లబ్ధి పొందాలని అన్నారు. రైతులకు ఇబ్బం దులు జరగకుండా హార్వెస్టర్ యజమానులు డ్రైవర్లు సహకరించాలని ఆర్పిఎంను 18 నుండి 20 మధ్యలో పెట్టి కోతలు చేపట్టాలన్నారు. పూర్తిగా ఎండించిన ధాన్యాన్ని విక్రయించినట్లయితే తాలు, తరుగు తీయడం జరగదు అన్నారు. రైతుకు ధాన్యం కాంటా పెట్టిన 48 గంటల లోపు రైతుల ఖాతాలలో బోనస్తో పాటు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. కేంద్రాలలో రైతులను ఇబ్బంది పెడితే చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు టోల్ ఫ్రీ నెంబర్ కు సమస్యలు ఎదురైతే ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రామ్ రెడ్డి, డీసీఎస్ఓ కృష్ణయ్య, డి ఎం సివిల్ సప్లైసు సంధ్యారాణి, డిపిఎం దాసు, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏపిఓ కుమార్, ఏపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి, ఐకేపీ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, పాలకుర్తి సమ్మేళ సోమనాధ ఆలయ చైర్మన్ కృష్ణమాచారి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాశీనాథం, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు పత్తి విక్రయించి మోసపోవద్దు



**– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**
**– మురిపిరాలలో జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభము**

**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మరిపిరాల గ్రామంలో మొట్ట మొదటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,మైలారం గ్రామంలోని భాగ్యలక్ష్మి జిన్నింగు మిల్లులో సోమవారం ఏర్పాటుచేసిన సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి టెంకాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మను నరకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను నమ్మి రైతుల మోసపోవద్దని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య సూచించారు,రైతులు తేమ లేకుండా చూసుకొని, నాణ్యమైన పత్తిని తెచ్చి మద్దతు ధర పొందాలని,కొనుగోలులో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తికొనుగోలు చేస్తుందన్నారు. పత్తి రైతులు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా పంట వివరాలు తెలుసుకోవాలని సూచించారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే దేశంలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అని గుర్తు చేశారు. కార్యక్రమంలోడిఆర్డివో రాంరెడ్డి మరియు డిసిఎస్ఓ డి.కిష్టయ్య, డీఎంసివిల్ సప్లిస్ సంధ్యారాణి,డీపీఎం దాసు, ఏపీఎం రవీందర్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్,మరియు బ్లాక్ అధ్యక్షుడు,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయకు, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన మండల కమిటీ ఎన్నిక

**వెంకటాపురం, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో సోమవారం వెంకటాపురం, వాజేడు మండలాల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ..గత 30 సంవత్సరాల నుండి మంద కృష్ణ మాదిగ ఉద్యమాల విధానాన్ని,ఆయన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే విధంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీ పనిచేయాలని అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి యావత్ భారత దేశ దళితుల మీద జరిగినట్టుగా భావించి నవంబరు ఒకటిన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరగబోయే మహాసభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ నాయకులకు ధృవీకరణ పత్రాలను అందించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా యాసం రమేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా చెన్నం రమేష్ మాదిగ,కార్యదర్శిగా చెన్నం గౌతం మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులుగా వేల్పుల వెంకటేష్,అధికార ప్రతినిధిగా కొడారి సత్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ నరేంద్ర మాదిగ,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ,జిల్లా నాయకులు యాసం మహేష్ మాదిగ,సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,కోగిల మల్లికార్జున్ మాదిగ,చెన్నం శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## హసన్‌పర్తి మండల ఎంపీడీవోను సన్మానించిన మాజీ సర్పంచ్ జోరుక పూల



**హసన్‌పర్తి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సుమవాణిని మాజీ సర్పంచ్ జోరుక పూల మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కట్ల కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జోరుక పూల, ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మరింత సేవలు అందించాలని, హసన్‌పర్తిని అభివృద్ధి మార్గంలో నిలబెట్టాలని ఎంపీడీవో సుమవాణిని కోరారు.

# కార్తీక సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**– ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి**





**ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం (శివాలయం)లో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం శరదృతువు కార్తీకమాస సోమవారాన్ని పురస్కరించుకొని ఉదయము 6:00 నుండి గణపతి పూజ శ్రీ పశుపతినాథ స్వామి వారికి పంచామృత సహిత రుద్రాభిషేకములు సామూహిక అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించామని భక్తులు అందరూ స్వామివారినీ అమ్మవారినీ దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు అని ఆలయ అర్చకులు ధూపదీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి సభ్యులు శ్రవణ్ కుమార్, లింగారావు, విష్ణుమూర్తి, తరుణ్, విజయ్, మహేందర్ విజయశ్రీ, మమత, శ్రీదేవి, స్వరూప, రజిత, వీణ శ్రీ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్నథపల్లి గ్రామ ప్రజలకు డీజే బాక్స్‌ను పంపిణి



**– ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి మండలం అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని జగన్నాథపల్లి గ్రామం ప్రజలకు సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి డీజే బాక్సు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నథపల్లి గ్రామంలోస్థానిక యూత్ నాయకులు, మహిళలు వినతి మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డ ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి,మండల పార్టీ నాయకులు గారే నర్సయ్య, సంకినేని ఎల్లస్వామి,కోలా సంపత్ చందు రామ్, ఉబ్బని సింహాద్రి, జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి స్థానిక నాయకులు అయిన డికొండ సంతోష్, సమ్మయ్య, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

**– ఎస్సై ముత్యం రాజేందర్**

**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మండలంలోని గ్రామాల యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ జిల్లారాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉన్న యువజన సంఘాలు మరియు యువకులు స్వచ్ఛందంగా తమ వంతు సహాయంగా పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.తేదీ 29-10-2025 ఉదయం 10 గంటల నుండి పాలకుర్తి బసారత్ ఫంక్షన్ హల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడుతుంది. కాబట్టి యువకులు ముందుండి, స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల సెల్ నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. రాజేందర్ ఎస్సై రాయ పర్తి పి ఎస్ 8712685216, (సంపత్ పీ సీ 9989197395) నెంబర్లకు ఫోన్ చేయాలనీ తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి/ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆటోలో ప్రయాణించి ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కొమ్ము రమేష్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, తోకల నర్సింహారెడ్డి, తోటకూరి రాజు, లావుడ్య తిరుపతి, అనుముల రఘుపతి రెడ్డి లతో పాటు నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత



**వెంకటాపురం, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామంలోని గోదావరి ఇసుకపాయ నుండి సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు,సిబ్బంది ఆ ప్రదేశానికి వెళ్లగా ఇసుకలోడు చేస్తున్న ఆరు ట్రాక్టర్లను,జెసిబిని పట్టుకొని తాహాశీల్దార్ కార్యాలయానికి తరలించామని,సంబంధిత జెసిబి,ట్రాక్టర్ల యజమానులపై చట్ట ప్రకారం జరిమానా విధించబడుతుందని స్థానిక తహాశీల్దార్ వేణుగోపాల్ మీడియాకు తెలిపారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శివ శంకర్ రెడ్డి



**లింగాల గణపురం, అక్టోబర్, 27 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయంలో గ్రూప్ వన్ సర్వీసెస్ ద్వారా నియామకమైన కె శివశంకర్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రఘురామకృష్ణ, మండల పరిషత్ సూపరిండెంట్ బీసీ సీతారాం, కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు శాలువా కప్పి ఆహ్వానించారు.

# లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలి



**వెంకటాపురం అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** లంబాడాలకు ఎస్టీహోదా కల్పించడంవల్ల ఆదిమ తెగలకు చారిత్రాత్మక మైన అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆరోపించారు.లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని కోరుతూ నవంబర్ 3న ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం మండల కేంద్రం లోని కాఫెడ్ గ్రౌండ్ లో అన్ని ఆదివాసి సంఘాల ముఖ్య నాయకులతో కొర్స నర్సింహా మూర్తి అధ్యక్షతన సమావేశం సోమవారం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వలస కులాలాలను ఆదిమ తెగల్లో అక్రమంగా కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు.యాభై ఏళ్లుగా ఆదివాసీలు విద్యా,ఉద్యోగాలు కోల్పోయి ఎంతో వెనకబాటు తనానికి గురైనట్టు ప్రజలకు తెలిపారు.ఏ మాత్రం ఆదిమ లక్షణాలు లేని వలస కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించే అంతవరకు పోరాటం ఆపొద్దని అన్నారు.ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ప్రతి గూడెం తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాక్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకె రవి,జాక్ లీగల్ అడ్వైజర్ కంతి కుమార స్వామి,జాక్ రాష్ట్ర కో-కన్వీనర్ లు పూనెం రాంచందర్,ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,జాక్ సలహాదారు కొర్స వెంకటేశ్వర్లు,లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత సమ్మయ్య,పర్శిక సతీష్,సోమరాజు,కబ్బాక శ్రవణ్,కుంజ మహేష్,నారాయణమ్మ,రామలక్ష్మి,ముర్రం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## మా కాలనీలో బడి ఏర్పాటు చేయండి

### కలెక్టర్ కు ఇందిరమ్మ కాలనీ వాసుల వినతి

మిర్యాలగూడ, అక్టోబర్ 27,( ప్రజాజ్యోతి ): కాలనీ పిల్లల విద్యాభివృద్ధి కోసం సర్కార్ బడి ఏర్పాటు చేయాలంటూ సోమవారం మిర్యాలగూడ పట్టణం లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన



కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు అంబటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ఏర్పడి సుమారు 20ఏళ్ళు అవుతుందని కాలనీలో అందరూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు దాదాపు 2 వేల మంది నివసిస్తున్నరన్నారు. పిల్లలు చదువు కోసం 3కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతోపాటు అద్దంకి –నార్కట్ పల్లి హైవే దాటాల్సిఉ ండటం తో ప్రమాదకర పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైవే పై తరుచూ ప్రమాదాలు జరుగుతుండటం తో బిక్కు బిక్కు మంటూ రోడ్డు దాటాల్సి వస్తుందన్నారు.ఈ పరిస్థితి ని ఇప్పటికే ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారన్నారు. తమ పరిస్థితి అర్థం చేసుకుని జిల్లా కలెక్టర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట పల్లె భాస్కర్, రాచూరి బిక్షం, ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## రైతు బజార్ ను పరిశుభ్రంగా ఉంచండి

### మున్సిపల్ సిబ్బంది ని ఆదేశించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి): రైతులకు,ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిత్యం రైతు బజార్ ను పరిశు భ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు స్థానిక ఎమ్మెల్యే





బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ). సోమవారం పట్టణంలోని రైతు బజార్ ను తెల్లవారుజాము 5:00 గంటలకు ఆకస్మికంగా సందర్శిం చారు.మార్కెట్ అంతా తిరిగి పరిశీలించారు.అక్కడక్కడా చెత్తచెదారం పేరుకు పోవడం గమనించారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడి పారిశుద్యం గురించి, రైతు బజార్లో వారు ఎదురుకుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.రైతులు కూడా రోడ్డుపై కాకుండా తమకు కేటాయించిన షాప్ లలో కూరగాయలు పెట్టుకోవాలి అని కోరారు. దీనివలన వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు.అలాగే ప్రతిరోజు కూరగాయల వేస్టేజ్ శుభ్రప్రచాలి అని మున్సిపల్ సిబ్బందిని అదేశించారు. అకాల వర్షాలతో అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు శు భ్రత పాటించటం అవసరమన్నారు.

### ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

నాగారం, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి: ప్రభుత్వం అందించే ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు రైతులు



సద్వినియోగం చేసుకొని మూగ జీవాలను కాపాడుకోవాలి అని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామం ఉచిత గాలి కుంటు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం ఉంటుంది అని అన్నారు. ఎఫ్ ఎం డి వ్యాక్సిన్ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పశువులకు తప్పక వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి ఎల్ ఎస్ ఏ టి మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యాసంగి బోనస్ డబ్బులు వేయాలి

### అన్నెం అంజిరెడ్డి

కోదాడ టౌన్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి): యాసంగి బోన స్ డబ్బులు రైతులకి తక్షణమే వేసి ఖరీఫ్ వడ్లను తీసుకోవాలని రామలక్ష్మి పురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులకు



క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని యాసంగి వడ్లకు ఇంతవరకు వేయలేదని దీనికి ప్రభుత్వ వైఫల్యమా, అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఖరీఫ్ పంట కొనుగోలు కంటే ముందే యాసంగి బోనస్ రైతులకు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు సన్న రకం దాన్యం వేయడం వలన పెట్టుబడి పెరిగిందని అన్నారు. తక్షణమే యాసంగి బోనస్ వేసి రైతుల ను ఆదుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట దిగుబడి కూడా తగ్గిందని, అధికారు లు ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు పంట నష్టపరిహారం కూడా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ‘ గీతన్న బంధు’ ప్రకటించాలి

**గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్ల కేటాయించాలి**

**‘ కల్లుగీత’ కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం: ఎలుగూరి గోవిందు**

**తుంగతుర్తి లో కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలు**

**కదిలిన కల్లుగీత గౌడన్నలు**

తుంగతుర్తి, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి): కల్లు గీత వృత్తిపై ఆధారపడి దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్న గీత కార్మికుల సంక్షేమం కోసం ‘ గీతన్న బంధు’ ప్రకటించి కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మద్దెల నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా నాలుగవ



మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ... కల్లుగీత వృత్తికి అండగా నిలిచిన (కంఠ మహేశ్వరుడు) స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అమరు దు బొమ్మగాని ధర్మ బిక్షం, యన్ ఆర్ దాట్ల నాయకత్వంలో 1957లో ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్లో కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో వేలంపాట విధానం రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయాలని మహి పూజ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చెట్టుపై హక్కు మాకు ఉండాలని భూస్వాములు ఆగడాలు అరికట్టాలని వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్లపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించినట్లు తెలిపారు. బహుళ జాతి కంపెనీల లిక్కర్ మరియు శీతల పానీయాల ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయని, ఫలితంగా గీత వృత్తిలో ఉపాధి దొరకక బ్రతుకుతెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆసరా పెన్షన్లు, ఎక్స్గ్రేషియాతో సరిపెట్టకుండా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కళు ్యగీత కార్పోరేషన్ కు ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించారని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని, ఉన్న 560 జీవో అమలు చేయాలి లేదా కొనివ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గ్రామ పంచాయతీలలో చెట్లు గీత కార్మికులు ఉన్నచోట సొసైటీలకు అవకాశం కల్పించాలన్నారు.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణంతో గీతన్న బంధు ప్రకటించి పాటు,10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూపు సొసైటీలు చేసుకున్న వారందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడగీత కార్మికులు అందర్నీ రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేసిందని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు,నూతనకల్, మద్దిరాల అధ్యక్షుడు తణుకు సైదులు గౌడ్, ఆకుల రమేష్,తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి చిర్ర నరేష్, గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు, బుర్ర శ్రీనివాస్, గుండ గాని అంజయ్య, గడ్డం ఉప్పలయ్య, సూదగాని రాజయ్య, మారగాని వెంకటయ్య, వివిధ మండలాల నాయకులు కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రైతు రాజ్యం

### చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

తుంగతుర్తి, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనతో నే రైతు రాజ్యం సాధ్యమవుతుందని తుంగతుర్తి



వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లి, ఎక్స్ రోడ్డు తండా, గొట్టిపర్తి, గానుగ బండ, తూర్పు గూడెం, తుంగతుర్తి, అన్నారం,గుడి తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దయానందం తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పదేండ్ల కాలంలో రైతులకు బిఆర్ఎస్ చేయని మేలు, పది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు.కర్షకుల కష్టసుఖాలు తెలిసిన రైతు ప్రభుత్వం మాదనీ, అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామిని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి రైతన్నల కళ్ళల్లో ఆనందం నింపిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాల్ కు ఏ గ్రేడ్ రకానికి రూ.2,389, సాధారణ రకానికి



రూ.2,369 అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నరకాలకు అదనంగా క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్ట పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సి సీ లు రామయ్య, రమేష్, సీఎఫ్ నర్సింగ్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జమున,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ సింగ్, సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, గొట్టిపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు వెంకన్న, రవీందర్, ఆయా గ్రామాల ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా వున్న రేషన్ షాపు ల డీలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

### – సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, అక్టోబర్ 27,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ డివిజన్లో ఖాళీగా ఉన్న రెండు ప్రభుత్వ చౌక ధరల దుకాణాలడీలర్ షిప్ కోసం అర్హులైన వారు నవంబర్ 10వ తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ సోమవారం తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి ( జనరల్ ), అడవిదేవులపల్లి మండలంలోని బాల్నేంపల్లి ( బీసీ జనరల్ ) షాపుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు తో పాటు 250 రూపాయల దరఖాస్తు రుసుము మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్




కార్యాలయం పేరిట డిడి తీసి సమర్పించాలన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఆ పైన ఉత్తీర్ణులై, 18 సంవత్సరాల పైబడి, 40 సంవత్సరాలలోపు వయసు వారై ఉండాలన్నారు. అభ్యర్థి గ్రామపంచాయతీ స్థానికుడై ఉండాలన్నారు. అభ్యర్థికి ఇతర వ్యాపారాలు ఉండరాదని, ప్రజా పంపిణీ వ్యవస్థ అధికారికి బంధువులై ఉండరాదని కోరారు. అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, వాటిలో ఎక్కువ మార్కులు సంపాదించిన వారిని ఉత్తీర్ణులుగా పేర్కొంటారని అన్నారు. అర్హత,ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎల్లారెడ్డిగూడెం చెరువును కాపాడాలని, జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు

నార్కట్ పల్లి, అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి ): సోమవారం రోజున నిర్వహించిన జిల్లా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సోమ సముద్రం చెరువు పై జరుగుతున్న 50 ఎకరాల ప్రభుత్వ భూమి చెరువు శిఖం ఆక్రమణల గురించి అదేవిధంగా చెరువులో వెంచర్ చేసి కడీలు



పాతుతున్న నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు వాడపల్లి నవీన్ ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ ఫిర్యాదు పై అడిషనల్ కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు తక్షణమే విచారణ చేసి, చెరువు భూమిని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రామ చెరువు ప్రాణాధారం రైతులకు నీరు, పశువులకు తాగునీరు, ప్రకృతికి ఆభరణం. అందరం కలిసి చెరువును రక్షించుకోవాలని ఎవరైనా చెరువులో ఆక్రమణకు ప్రయత్నిస్తే, గ్రామ ప్రజలు ఒక్కటై ఎదిరించాలని చెరువు కాపాడితే ఊరు నిలుస్తుంది, జీవం నిలుస్తుందని గ్రామ ప్రజలు అందరం చేతులు కలిపి, చెరువును శాశ్వతంగా రక్షించే దిశగా ముందడుగు వేయాలని.గ్రామంలో ఉన్న ప్రజలందరు బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రకృతి సంపద సురక్షితంగా ఉంటుందని అన్నారు.

## చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

**మిర్యాలగూడ, అక్టోబర్ 27,( ప్రజాజ్యోతి ):** కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. సోమవారం మిర్యాలగూడ లో విలేకరులసమావేశం లో మాట్లాడారు.కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పనివిధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తుందని ధ్వజమెత్తారు.

చట్టాలనుకాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించా లని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే లేబర్



అధికారులను తనిఖీలు చేయకుండాఅడ్డకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్నఅగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి 15 లక్షల రూపాయల సహాయాన్ని అందించిన మై హోమ్ ఇండస్ట్రీస్



మఠంపల్లి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న శుభవార్త దేవాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ కి అనుబంధంగా డైనింగ్ హాల్ నిర్మాణం కోసం స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు శుభవార్త దేవాలయం ఫాదర్ రాజారెడ్డి మరియు కమిటీ సభ్యులు చిన్నపరెడ్డి తెలిపారు.

ఇట్టి 15 లక్షల చెక్కు ని సంస్థ యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు అందచేసి మాట్లాడుతూ సంస్థ సామాజిక కార్యక్రమములలో భాగంగా గతంలో కూడా శుభవార్త దేవాలయం నందు సుమారు 24 లక్షల రూపాయలు తో దేవాలయం ప్రాంగణంలో సిసి ఫ్లోరింగ్ మరియు డైనింగ్ హల్ కోసం సీసీ ఫ్లోరింగ్ పనులు చేసినట్లు తెలిపారు.పరిసర గ్రామాల అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారాలతో సంస్థ సామాజిక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమము లో సంస్థ జియం శ్రీరామ్,ఏజియం శ్రీనివాస్,దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# కోటిలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు









**కమ్మర్‌పల్లి అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి)** కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో ఉమా పార్థివ కోటిలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు మూడవరోజు భక్తి శ్రద్ధలతో శ్రీ కోటిలింగేశ్వర ఆలయం వద్ద స్వామి వారి కల్యాణోత్సవం సోమవారం నాడు పురోహితులు గంగ ప్రసాద్, భువన దీక్షితులు, చంద్ర శేఖర్ శర్మ ల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సాగింది ,ఈ కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ గురు మాధవనంద పీఠం వ్యవస్థాపకులు శ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,అనంతరం కరకమలములచే ప్రారంభించారు. ప్రభాత వేళ భక్తుల మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం మార్మోగనుంది. అనంతరం దేవస్థానంలో కల్యాణ మహోత్సవం ఎదురుకోలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,సాయంత్రం శివ మాల భక్తులు పాల్గొని భక్తుల రథోత్సవం కార్యక్రమం కొనసాగింది.రథం చుట్టూ,ఓం నమశ్శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంతమంతా భక్తి భజనలతో నిండిపోయింది. రథోత్సవం అనంతరం రతమంత్ర పఠనం,హారతి సేవలు,అన్నప్రసాద వితరణ వంటి విశిష్ట కార్యక్రమాలు జరిపారు .వేలాదిగా భక్తులు హాజరై స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని దర్శించుకుంటారని తెలిపారు,కోటిలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నీటి, విద్యుత్,సదుపాయాలు కల్పించామని తెలిపారు. కోటిలింగేశ్వర ఆలయం పరిసరాలు దీపాలతో, పుష్పాలతో అలంకరించబడటంతో ప్రాంతమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ప్రాణవేశ్వరి, రాజేశ్వరి, భువనేశ్వరి, జ్ఞానేశ్వరి, రాజ గౌతమ్, నలేష్ శర్మ, సాయి శ్రీ వాణి, సతీష్. శివ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నవంబర్ 2న గ్రామపంచాయతీ మల్టీ పర్పస్

# కార్మికుల సమస్యల పరిష్కారానికి సమావేశం




**గాంధారి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గ్రామపంచాయతీల మల్టీ పర్పస్ కార్మికుల సమావేశం నవంబర్ 2వ తేదీన జరగనుంది. ఈ సమావేశానికి మండల పరిధిలోని జిపి కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు, మండల నాయకులు ప్రకాశ్ మరియు దేవి సింగ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో పంచాయతీ సెక్రటరీలు కార్మికుల జీతాల్లో దోపిడీకి పాల్పడుతున్నారని, వేతనాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, పని భారం అధికమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంటును పెంచే దిశగా కార్మికులు ఐక్యంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రాజేశ్వర్ వినతిపత్రం స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సంతోష్, సోమలాల్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రా ఆఫ్ లాట్ ప్రక్రియ జిల్లా కలెక్టర్

# ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో విజయవంతం







**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 27. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పరిధిలో మద్యం షాపుల కేటాయింపులో భాగంగా సోమవారం కామారెడ్డి పట్టణంలోని రేణుకా దేవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మద్యం పాలసీ 2025-27 సంవత్సరాలకు సంబందించి లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ ఆధ్వర్యంలో లక్కీ డిప్ పద్ధతిలో షాపుల కేటాయింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అధికారులు, టెండర్ దాఖలు దారులు పాల్గొన్నారు. లక్కీ డ్రా కోసం ఎక్సైజ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. కొత్త మద్యం దుకాణాలు డిసెంబర్ 1 , 2025 నుండి నవంబర్ 30 , 2027 వరకు కాల పరిమితి కలిగి ఉంది.

# వడ్లను త్వరగా కొనుగోలు చేయాలి

– మాజీ జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి వడ్ల కొనుగోలు సెంటర్ ను సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటను అధికారులు త్వరగా కొనుగోలు చేయాలని వడ్ల సెంటర్ ను పరిశీలించిన అనంతరం అధికారులతో మోహన్ రెడ్డి చరవాణి తో మాట్లాడారు వాతావరణ దృశ్య వర్షాల పడే సూచన ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరగా కొనుగోలు చేయాలని మైచర్ పేరుతో రైతులను ఇబ్బంది చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని కావలసిన లారీలను హమాలీలను త్వరగా ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయాలని రైస్ మిల్ ఓనర్లు రైతుల కు ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులతో మాట్లాడాలని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## చురుకుగా కొనసాగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు







**నిజామాబాదు రూరల్: అక్టోబర్: 27 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండూరు గ్రామంలో గల కప్పల వాగులో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని మిషన్ భగీరథ ఏఈ శివ కుమార్ మండల ఇన్చార్జి చారి తెలిపారు. రెండు నెలల క్రితం ఆగస్టు 28 తేదీన ఉదయం భారీ వర్షాలతో వరద ఉధృతికి పైపులై కొట్టుకుపోయింది. ఆ రోజు నుండి నేటివరకు సిరికొండ మండలానికి మిషన్ భగీరథ నీళ్లు రాక రెండు నెలలు కావస్తుంది.అధికారులు చర్యలు చేపట్టి చురుకుగా పనులు కొనసాగుతున్నాయని,వచ్చే మంగళవారానికి మండలానికి నీళ్లు రావడానికి కృషి చేస్తున్నామని మిషన్ భగీరథ ఏఈ శివ కుమార్ మండల ఇన్చార్జి చారి తెలిపారు. వరద ఉధృతి తగ్గకపోవడం వల్ల పనులు ఆలస్యమయ్యాయని వారన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న రైస్ మిల్లర్లు

– మళ్లీ పాత తప్పిదాలు పునరావృతం – కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని మిల్లర్లు



**బీర్కూర్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం బోనస్ ఇస్తుందనే ఆశతో సొసైటీలు, ఐకేపీల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలకు ఏర్పాటు చేశారు. పంటను మాయిశ్చర్ మిషన్ ద్వారా చెక్ చేసి లారీలు రైస్ మిల్లులకు తరలించారు. అయితే అక్కడ మిల్లర్ యజమానులు కొత్త కొత్త కారణాలు చెబుతూ లారీ అన్ లోడ్ చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శనివారం నసురుల్లాబాదులో రైస్ మిల్లర్లు ధాన్యం లారీలను వాపస్ పంపడంతో రైతులు రాస్తారోకో చేపట్టారు. తాజాగా సోమవారం బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ లో రైస్ మిల్లు యజమాని కాంటా పెట్టిన లారీలను వాపస్ పంపడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా సొసైటీ సెక్రటరీలు, రైస్ మిల్లర్ యజమానులు కుమ్మక్కై రైతులకు భారీ నష్టాలు కలిగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరిస్తూ కలెక్టర్ ఆదేశాలను బేఖాతారు చేస్తుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా కష్టానికి న్యాయం చేయాలని, వెంటనే రైస్ మిల్లర్లు పంట తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకుని రైతుల కష్టాలకు ముగింపు పలకాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజావాణిలో 106 దరఖాస్తులు

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 27. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆయా శాఖలకు సంబంధించిన 106 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# కాలభైరవ దుకాణ సముదాయాల వేళము

**రామారెడ్డి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్న పల్లి - రామారెడ్డి లో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలోని దుకాణాల సముదాయం 1) కిరాణం, కొబ్బరికాయలు,పుసవేర్లు,కు సంబంధించి 2) ఆధ్యాత్మిక పుస్తకాలు, ఆర్టికల్, కు సంబంధించిన వస్తువు సామాగ్రిని, పై వాటికి సంబంధించి ఈనెల 29 బుధవారం దేవస్థాన ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేళము నిర్వహించబడును అని ఈ యొక్క వేలంలో పాల్గొనదలచిన వారు ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రంతోపాటు, 10000/- డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలెనని కార్యనిర్వాహణ అధికారి ప్రభు చంద్రం తెలిపారు.

# వన్యప్రాణులు నివాసంకు ఈ ప్రాంతం అనుకూలం

– కామారెడ్డి డివిజనల్ అటవీ అధికారి రామకృష్ణ



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్27(ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లాలో గల అటవీ ప్రాంతం చిరుతలు,ఎలుగుబంట్లు నివసించడానికి అనుకూల ప్రాంతమని కామారెడ్డి డివిజనల్ అటవీ అధికారి రామకృష్ణ తెలిపారు. నాగిరెడ్డిపేట రేంజ్ పరిధిలోగల లొంకలపల్లి గ్రామ శివారులో చిరుత పులి సంచరించిన ప్రాంతాలను సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీలో వన్యప్రాణులకు ఆహారం నీరు ఉన్నంతకాలం అటవీను విడిచి బయటకు రావు అని, వీటి కోసం సహజ సిద్ధంగా నీళ్లు ఉండేలా అటవీ ప్రాంతంలో గుంతలను,చెక్ డ్యాములను నిర్మించామని తెలిపారు.చిరుత పులి తల్లితో కాకుండా ఒంటరిగా ఉండేందుకు కొత్త ప్రాంతమును ఏర్పాటు చేస్తుందని, దానిలో భాగంగా ఇక్కడ ఒకటిన్నర సంవత్సరాల వయసు గల చిరుత పులి సంచరించిందని సూచించారు. అటవీ ప్రాంతంలో మేకలు మేత మేసేందుకు వెళ్లే కాపరులు జాగ్రత్తగా ఉండాలని,అటవీ భూమిలోకి మేకలు గొడ్డలితో కాపర్లు వెళ్ళరాదని, మేకల కాపరులకు నోటీసులు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.చిరుత సంచారంతో ఈ ప్రాంతంలో రెండు కెమెరాలను ఏర్పాటుచేసి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.వన్యప్రాణుల గణన నవంబర్ చివరివారంలో 6 రోజులపాటు నిర్వహిస్తారని ఈ గణనలో వన్యప్రాణులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుస్తుంది ఆయన అన్నారు.కామారెడ్డి డివిజన్ పరిధిలో 50 వేల మొక్కలను అటవీ భూమిలో నాటామని, వచ్చే సంవత్సరానికి లక్ష మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని నర్సరీలో మొక్కలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. వారి వెంట డిఆర్ఓ రవికుమార్,బీట్ అధికారి నవీన్ ఉన్నారు.

## జీనియస్ బుక్‌లో చోటు దక్కించుకున్న తాండూరు వాసి



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్27(ప్రజాజ్యోతి):** సామాజిక సేవా దృక్పథం,ప్రాచీన కళాపోషణ,ఆధ్యాత్మికత తో పాటు పలు రంగాల్లో నైపుణ్యతకు గాను తాండూర్ గ్రామానికి చెందిన కొమ్మ దత్తుకి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని భారత విద్యా భవన్ ఆడిటోరియంలో జరిగిన ఒక కార్యక్రమంలో ... తెలంగాణ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీ వారు ప్రధానం చేసిన ప్రైడ్ ఆఫ్ నేషన్ టాలెంట్ అవార్డ్స్ 2025 లో భాగంగా వీరికి ఈ అవార్డు దక్కింది. వీరు ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పేద మహిళల అభ్యున్నతికి పాటుపడుతూ అదేవిధంగా తాండూర్ త్రిలింగ రామేశ్వర రామేశ్వర దేవాలయం చైర్మన్ గా అతి పురాతన దేవాలయ పునర్ వైభవానికి కృషి చేయడం తో పాటు కవిగా, కళాకారులుగా పలు వేదికలపై అవార్డులు దక్కించుకున్నారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో టాలెంట్ అవార్డులు దక్కించుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

### కమ్మర్‌పల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్‌లో వివిధ పనులకు భూమి పూజ



**కమ్మర్‌పల్లి, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి).** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌లో వివిధ పనులకు ప్రభుత్వం 15 లక్షల రూపాయలు మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల వసతి సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా ఈ నిధులను వినియోగిస్తామని తెలిపారు.హాస్టల్‌లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు,శుభ్రత సదుపాయాలు, భోజనశాల మరమ్మతులు తదితర పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, మాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ,నూకల చిన్న మల్లయ్య,గణేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, హాస్టల్ వార్డెన్‌గంగామణి, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మాపూర్‌లో ఉచిత

## గాలికుంటు నివారణ టీకాలు



**మోర్తాడ్ అక్టోబర్ 27( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజు మాట్లాడుతూ 68పశువులకు ఆవులు మరియు గేదెలు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ల్యా తెసిమ్ ప్రభాకర్ ప్రభాస్ గ్రామస్తులు కుమ్మరి సాయన్న పిడుగు రాజేందర్ బాణాల రాజేశ్వర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్‌లో మాజీ

## రాష్ట్రపతి నారాయణ జయంతి



**మోర్తాడ్ అక్టోబర్ 27(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి బాపులే విగ్రహం వద్ద సోమవారం డిఎస్ఎస్ ఆధ్వర్యంలోమాజీ రాష్ట్రపతి కే ఆర్ నారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆదర్శ కేఆర్ నారాయణ కొనియాడారు. మహనీయ సేవలు మరువరానియి తొలి బడుగు బలహీన వర్గాల రాష్ట్రపతి కేఆర్ నారాయణ దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల డిఎస్ఎస్ అధ్యక్షులు పాలెం రాజారాం ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ సలహాదారులు ఎంసి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### ఐకెపి ఆధ్వర్యంలో

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 27 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం తాళ్ల రామడ్గు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళారులకు అమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి, బోనస్ పొందుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సిసి రాజేందర్, సంధ్య, సుమ, రూరల్ బిసి అధ్యక్షుడు బండారి నరేష్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు కుందేళ్ళ శీను, మురళీ, కిషన్, రైతులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనిది

- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్
- మరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ





**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 27:** జిల్లా పోలీస్ కార్యాలయం నుండి రాందాస్ చౌరస్తా మీదుగా వెల్కమ్ బోర్డు వరకు ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ, తిరిగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో 14 మంది పోలీసులు ప్రాణాలు అర్పించారు. అదేవిధంగా, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సెంట్రల్ మరియు రాష్ట్ర పోలీస్ విభాగాల 191 మంది సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా మన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగం వెళకట్టలేనిదని గుర్తుచేసుకుంటు సాగింది, వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్ , మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## బాధితు కుటుంబ సభ్యులను పరిమర్శించిన

# మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి

- తల్లి కూతురు బస్సు అగ్ని ప్రమాదంలో మరణం బాధాకరం





**మెదక్ ( ప్రజాజ్యోతి ) అక్టోబర్ 27 :** మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి, కూతురు మంగ. చందన కర్నూల్ సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. కాగా సోమవారం శివ్వాయిపల్లి పల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం.పద్మ దేవేందర్ రెడ్డి చేరుకొని సంధ్యారాణి,చందన మృత దేహాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఆనంద గౌడ్,సిద్ధ గౌడ్,లను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. బస్సు అగ్నిప్రమాదంలో తల్లి,కూతురు సజీవ దాహనం కావడం చాలా బాధాకరమని అన్నారు. వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,రైతు బందు మండల మాజీ అధ్యక్షులు కొత్తపల్లి. కిష్టయ్య,మాజీ ఎంపిటిసి సిద్దయ్య, మాజీ సర్పంచ్ మాదవి రవీందర్, పాపన్నపేట్ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,నాయకులు నరేందర్, విట్టల్, తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలు

# వాడి రైతులు అధిక దిగుబడి పొందాలి

- నాణ్యమైన విత్తనం పై క్షేత్ర దినోత్సవం - టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గరెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో లో వ్యవసాయ శాఖ సంగారెడ్డి జిల్లా ప్రొఫసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో లో నాణ్యమైన విత్తనం పై క్షేత్ర దినోత్సవం చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి వరి విత్తనం వారే తయారు చేసుకొనే విధం గా వ్యవసాయ శాఖ సంగారెడ్డి జిల్లా,ప్రొఫసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం జూన్ 3 వ తేదీన ప్రతి గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున న్యాయమైన విత్తనని సరఫరా చేయడం జరిగింది. ఈ క్షేత్ర దినోత్సవం లో భాగంగా రైతుల యొక్క అనుభవలను తోటి రైతులతో పంచుకున్నారు. శత్రావెతలు న్యాయమైన విత్తన తయారు చేసే విధానం పంట సాగులో పాటించవలసిన యాజమాన్యం పద్ధతులు తీసుకోవాల్సిన జాగర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలజగ్గరెడ్డి మాట్లాడుతూ రైతులు పాతపద్ధతిలా న్యాయమైన తమ విత్తనాలు నిలవాచేసుకొని అధిక దిగుబడులు పొందాలని మరియు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలని పాటించి అధిక దిగుబడులు పొందాలని శాస్త్రా వెతలను న్యాయమైన విత్తనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్, వ్యవసాయ అధికారి ప్రతిభ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

- వృత్తి యందు నిబద్ధత, బాధ్యత క్రమశిక్షణగా విధులు నిర్వహించాలి
- మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం కలెక్టర్ రాహుల్ రాజ్
- మెదక్ నూతన ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన వారితో జిల్లా కలెక్టర్ చిట్ -చాట్





**మెదక్ (ప్రజాజ్యోతి) 27 అక్టోబర్ :** పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు. కొత్తగా కేటాయించబడిన ఎంపీడీఓ పేరు బాధ్యతలు చేపట్టిన వారిలో 1) తూప్రాన్ (టి.శాలిక తేలు),( 2)నార్సింగి వి. (ప్రీతి రెడ్డి),(03) వలుస శ్రేయంత్ హవేలీ ఘన్పూర్, (04)బానోత్ ప్రవీణ్ (చిలిపిచేడ్),( 05)సి.హె చ్ వేద ప్రకాశ్ రెడ్డి (అల్లాదుర్గ్) ఈ ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా

- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ
- లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- భారీ పోలీసు బందోబస్తు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్















**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 27 :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్దతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూమెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నా రు , మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్ రావు,డిటిఎఫ్ సీఐ గోపాల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం వెళకట్టలేనివి

- అదనపు ఎస్పీ మహేందర్





**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 27:** పోలీస్ అమరవీరుల త్యాగం వెళకట్టలేనివని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పేర్కొన్నారు. మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఫ్లాగ్ డే వారోత్సవాల భాగంగా, అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని రేగోడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోచారం గ్రామానికి చెందిన అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ రాములు ఫోటోకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నా రు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఇక కార్యక్రమం అనంతరం, సిందోల్ గ్రామంలో సీసీ కెమెరాలను అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ శ్రీమతి రేణుక, ఎస్సై పోచయ్య పాల్గొన్నారు. అలాగే, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను గుర్తించి యజమానికి తిరిగి అందజేసిన అదనపు ఎస్పీ మహేందర్ ప్రజా సేవా ధృక్పథానికి నిదర్శనంగా నిలిచారు.సీఐ శ్రీమతి రేణుక మాట్లాడుతూ, పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటారు. అమరవీరుల దినం సందర్భం గా వారి త్యాగాలను స్మరించుకోవడం మా విధి అని తెలిపారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, వీధి భద్రతా నిర్వహణలో, ప్రజా రక్షణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులు మా గర్వకారణం అని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసుల కృషి అభినందనీయమైనది. దేశవ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత సమీపంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పోచయ్య, ప్రవీణ్ రెడ్డి, శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మండల ప్రజా ప్రతినిధులు మన్నే భాస్కర్, గున్న సంగమేశ్వర్, చోటు మియా, అలాగే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోరక్షణ అనే అంశంపై రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి విజేత

- విద్యార్థి యూసుఫ్ బాబా - విద్యార్థిని అభినందించిన మండల విద్యాధికారి దశరథ్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోగరుపల్లి విద్యార్థి యూసుఫ్ బాబా 9వ తరగతి విద్యార్థి గోరక్షణ అనే అంశంపై రాష్ట్రస్థాయిలో వ్యాసరచనలో పాల్గొని తృతీయ బహుమతి విజేతగా నిలవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, కిష్టయ్య, డి శ్రీనివాస్, జ్యోతి, నీలవేణి, నరేందర్, శ్రీనివాస్ వెంకటేశం, మంజుల, రాములు, వేణుగోపాల్, గో సంరక్షణ అంశం గోలనే పెంచడం ద్వారా పాడిపంటలకు ఉపయోగకరమని, ఆవు పేడ ద్వారా వ్యవసాయదారునికి మందులు లేకుండా పంటలు పండించవచ్చునని, సేంద్రియ ఎరువుల తయారు చేయుటకు ఎంతో ఉపయోగమని, ఆవు మూత్ర విసర్జన ద్వారా మానవునికి ఎంతో ఉపయోగ ఉంటుందని పేడ ద్వారా గోబర్ గ్యాస్ తయారు చేసుకొని ఇళ్లలో దీపాలంకరణ చేసుకోవడానికి సులభతరమని, ఆవులు ఇచ్చు పాల ద్వారా మానవుని పెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని విద్యార్థికి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి వచ్చినందుకు విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థిని కొనియాడారు.

# అమరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి: ఏసీపీ రవీందర్ రెడ్డి



**సిద్ధిపేట , అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి) :** పోలీసు అమరవీరులు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వీరులని ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సిద్దిపేట పట్టణంలో సోమవారం సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస్ థియేటర్ సమీపంలోని హైదరాబాద్ రోడ్డుపై ఏసీపీ రవీందర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీకి ప్రారంభం పలికారు. విద్యార్థిని, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్న ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగి, అమరుల త్యాగాలను స్మరించుకుంది. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను తరతరాలకు స్ఫూర్తిగా నిలపటమే సైకిల్ ర్యాలీ ఉద్దేశమన్నారు. ప్రజలలో పోలీసుల పట్ల గౌరవ భావం, సత్సంబంధాలు మరింత బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్కుమార్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ తోపాటు స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్



**పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ క్షీణిస్తోందని విద్యా శాఖకు మంత్రి లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు అని విద్యార్థుల నిధుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్లక్ష్య వైఖరిని వెంటనే మార్చుకోవాలని అన్నారు. వీలైనంత తొందరలో విద్యార్థుల అభ్యున్నతి కోసం కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలని, లేనియెడల ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు విద్యా వ్యవస్థ క్షీణతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని, విద్యార్థుల హక్కుల కోసం ఎన్ని పోరాటాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# మాతా శిశు ఆసుపత్రిలో నిర్లక్ష్యపు వైద్యం

- బాలింత మృతిపై ప్రజా సంఘాల ఆగ్రహం
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి
- ప్రజాసంఘాల డిమాండ్





**తాండూరు అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిలో కాన్పు కోసం వచ్చి పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి (బాలింత) మృతిచెందడం చాలా బాధాకరమైన విషయం అని ప్రజా సంఘాలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.చంద్రప్ప, యంఆర్ పిఎస్ సీనియర్ నాయకుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మాత శిశు ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంలో వైద్యులు సకాలంలో వైద్యం చేయక పోవడమే ప్రజల ప్రాణాలు పోతున్నాయని చెప్పారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ ఉన్నత అధికారులు, పాలకులు స్పందించి ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు నవీన్, వీరేశం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతకు అండగా షీ టీమ్

- బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు




**దోమ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. సోమవారం దోమ మండల కేంద్రలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో దోమ ఎస్ఐ వసంత్ కుమార్ జాదవ్,కళా బృందం ఇంచార్జ్ అశోక్ సమక్షంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ.. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు.అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు,నిర్భయ చట్టం,పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్,రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.రాములు, అద్యాపక బృందం తోపాటు షీ టీం సభ్యులు సావిత్రి,శోభ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకతతో మద్యం దుకాణాల లాటరీ నిర్వహించడం జరిగింది



- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ లో 111 షాపులకు గాను 8,536 దరఖాస్తులు
- సరూర్నగర్ ఎక్సైజ్ యూనిట్ లో 138 షాపులకు గాను 7,845 దరఖాస్తులు
- శంషాబాద్‌లో పూర్తయిన 249 మద్యం దుకాణాలకు లాటరీ
- డిసెంబర్ 1వ తేదీ నుండి 2025-2027 కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం




**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 2025-2027 సంవత్సరాలకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 249 %జు%4 మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి లాటరి పద్ధతి ద్వారా పూర్తి పారదర్శకంగా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ హాల్ నందు సరూర్ నగర్ యూనిట్ 138 రిటైల్ మద్యం దుకాణాల, శంషాబాద్ యూనిట్ 111 రిటైల్ మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సరూర్ నగర్ యూనిట్ 138 లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శంషాబాద్ యూనిట్ 111 లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి పారదర్శకతతో మద్యం దుకాణాల లాటరీ నిర్వహించడం జరిగినదని, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో మొత్తం 249 %జు%4 షాపులు ఉండగా, అందులో సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ 138 మద్యం దుకాణాలకు సంబంధించి 7,845, శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ 111 మద్యం దుకాణాలకు సంబంధించి 8,536 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని మద్యం షాపులను పారదర్శకంగా లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ మద్యం షాపుల లాటరీ కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ తరపున హెల్త్ స్టాల్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి ఉజ్వల రెడ్డి, శంషాబాద్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి కృష్ణప్రియ పర్యవేక్షణలో మద్యం దుకాణాల ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ఆర్జీఐఏ సిఐ బాలరాజు, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారుల కొరడా

- నిబంధనలు పాటించని 4 బస్సులు సీజ్,15 బస్సులపై కేసులు నమోదు - మూడు రోజులుగా కొనసాగుతూనే ఉన్న ఆర్టిఏ అధికారుల తనిఖీలు
- నిబంధనలు అకతిక్రమించి బస్సులు నడిపితే కఠిన చర్యలు తప్పవు - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నవీన్






**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** కర్నూల్ లో జరిగిన ప్రైవేట్ బస్ ట్రావెల్ దగ్ధం ఘటన నేపథ్యంలో బెంగుళూరు వైపు నుండి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులను ఆర్టిఏ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆర్టిఏ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారిపై మూడురోజులుగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీలలో 200 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేయగా నిబ్బందులను పాటించని బస్సులను 4 సీజ్ చేసి,15 బస్సులపై కేసుల్లో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి అని, కానీ కర్నూలు ఘటన నేపథ్యంలో మరిన్ని తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుంద న్నారు. ప్రైవేట్ బస్సులలో డ్రైవర్‌తో పాటు సెకన్డ్రైవర్ ఉన్నాడా లేదా అని, కెపాసిటీ మించి బస్సులలో ప్రయాణికులను ఎక్కించడం, ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్, బస్సులకు సంబంధించిన డాక్యుమెంట్ పత్రాలన్నీ ఉన్నాయా లే అని తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిబంధనలకు అధిక్రమించి బస్సులను నడిపితే కఠిన చర్యలు తీసుకొని సీట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్టిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు సందర్భంగా వ్యాసరచన పోటీలు



**సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** పోలీస్ కమేమరేషన్ డే సందర్భంగా శిరిడీ సాయిబాబా హైస్కూల్‌లో "డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర-విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధానం" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోపాలపురం ఏసీపీ, తుకారాంగేట్ ఎస్ హెచ్ ఓ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సమాజ శాంతి, ప్రజా భద్రత, మత్తు పదార్థాల నియంత్రణలో పోలీసుల కీలక పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అధికారులు విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు వివరించి, క్రమశిక్షణతో, బాధ్యతతో, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంచడమే కాకుండా, సమాజ సేవలో పోలీసుల త్యాగం, నిబద్ధతను గౌరవించే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించము అని తెలిపారు.

## శ్రీశైలంలో డిప్యూటీ మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి దంపతులు శ్రీ శైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు దేశ ప్రజల సుఖశాంతులు, అభ్యుదయం కోసం భగవంతుని ప్రార్థించారు. శ్రీశైలం ఆలయ పరిసరాల్లో భక్తులతో కిటకిటలాడింది.

# సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలకమైంది

- బెల్కటూరు దేవాలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- భద్రతపరమైనది సిసి కెమెరాలు - కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్





**తాండూరు అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామ శివారులోని శ్రీ మల్లికార్జున భ్రమరాంబల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్, స్థానిక గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో రక్షణతో పాటు భద్రతపరమైన అంశాలలో ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ఒక సీసీ కెమెరా ఎంతోమంది పోలీసులతో సమానం అన్నారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకున్న సీసీ కెమెరా ద్వారా నమోదైన రికార్డు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నిరంజన్ స్వామి, గుండప్ప, శ్రీనివాస్, శెట్టి చెంద్ర శేఖర్, సిద్దు, ముత్యాలు, పరమేష్, రాచన్న, సాకాలి సంజీవ, నర్సిములు, శివకుమార్, వెంకట్, అశోక్, తదితరులు ఉన్నారు.

# తాండూరు ఆర్టీసీ డిపోలో ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ ఏర్పాటు

- అధ్యక్షుడిగా సుదర్శన్ నియామకం
- డిపో మేనేజర్ సురేష్‌ను కలిసిన నూతన కార్యవర్గం





**తాండూరు అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు బస్సు డిపోలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ప్రత్యేకంగా వెల్ఫేర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్‌లో నూతన అధ్యక్షుడిగా ఎన్ సుదర్శన్, ఉపాధ్యక్షురాలుగా ఎ సుజాత, జనరల్ సెక్రెటరీగా యం బాలరాజ్, జెయింట్ సెక్రెటరీగా కేషు రాం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెప్పారు. అనంతరం డిపోలో ఒద్దువులుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సీ,ఎస్టీ వర్గానికి చెందిన ఉద్యోగులు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు డిపో మేనేజర్ సురేష్ కుమార్ ను కలిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేసుకున్న వెల్ఫేర్ విషయాలను ఆయనతో పంచుకున్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బాధ్యతలు నిర్వహిస్తూనే హక్కుల సాధన కోసం నిరంతరయంగా కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు డిపో ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలి

- మండల తహసిల్దార్‌కు కెడీపి జెఏసి



**కొడంగల్ అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలని కెడిపి జేఏసీ కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, సోమవారం కోడంగల్ లోని మండల తహసిల్దార్ రాంబాబు కు కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో మెమొరండం అందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే కోడంగల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయిన అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఇక్కడే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు, ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇక్కడే ఏర్పాటు చేసి మరికొన్ని విద్యాసంస్థలను తీసుకువచ్చి ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేయాలన్నారు, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తే తరలింపుతో నిరాశనే ఎదురైందన్నారు, ఈ కార్యక్రమంలో కే డి పి జే సి నాయకులు భీమరాజు. వెంకట్ రామ్ రెడ్డి. మాసాని వెంకటయ్య. సూర్య నాయక్. శంకర్ బాబు. శేఖర్. పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు పూర్తి






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింప ప్రక్రియ సజావుగా జరిగింది. జిల్లాలోని 59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేయడం జరిగింది. ఇందులో వికారాబాద్ సర్కిల్ లో 12, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమినిపేట్ 6 మద్యం షాపులకు టెండర్లు తీసుకోవడం జరిగింది. మద్యం షాపుల కేటాయింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, అబ్కారీ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీనగర్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్



**సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సిటీ సెంట్రల్ జోన్ పరిధిలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ముదిరాజ్ భవన్‌లో జరిగిన ఈ బ్లడ్ క్యాంప్‌లో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి బ్లడ్ డొనేట్ చేయడం సంజీవని లాంటిదని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని" అన్నారు. బ్లడ్ డొనేట్ చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. దాదాపు 200 మంది యువతీ, యువకులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. వీరి నుంచి నిలోఫర్ ఆసుపత్రి సిబ్బంది రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, గాంధీనగర్ ఇన్స్పెక్టర్ బోస్ కిరణ్, నిలోఫర్ ఆసుపత్రి సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, గాంధీనగర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు - సామాజిక సేవలో భాగంగా విశేష స్పందన







**సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్ వద్ద ఈరోజు భారీ స్థాయిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు జరిగింది. ప్రజల ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరానికి ఉదయం నుంచే విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రక్తదానం ఒక మహత్తరమైన సేవ అని, ప్రతి బొట్టు రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంపులో నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో రక్తదానం సురక్షితంగా, వైద్య ప్రమాణాలతో కొనసాగుతోంది. రక్తదానం చేసిన ప్రతి వ్యక్తికి ధృవపత్రం, ఆరోగ్య సలహాలు అందజేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఏసిపి శశాంక్ రెడ్డి మాట్లాడుతూ "సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని కాపాడుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తాం అని తెలిపారు. ప్రజల విస్తృత పోలీస్‌ల సహకారంతో ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతంగా నిర్వహించాము ఏసీపీలు సీఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

**- ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- మహిళల భద్రతకు ప్రాధాన్యం, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు**
**- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

కోరుట్ల,అక్టోబర్ 27 ప్రజాజ్యోతి

వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను ఎస్పీ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ .. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.






గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షనిస్ట్ గా ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసిన రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 05-ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, డీఆర్సీబీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సి.ఐలు సురేష్, అనిల్ కుమార్, ఎస్సైలు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల టెండర్ ఖరారు..

లైసెన్స్ డ్రా ద్వారా ఎంపిక ..
ఎంపికైన వారు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారు..

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..
జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్27,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లోఏ4 దుకాణాల ,వైన్ షాపుల కోసం డ్రా నిర్వహించారు.
డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా



పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ , జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దుకాణములకు దరఖాస్తులను గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల జిల్లాలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ
జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో SC సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలుకేటాయించడం జరిగిందని వివరించారు.
ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడికి జైలు శిక్ష..

జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్27,ప్రజాజ్యోతి.

మైనర్ బాలిక అత్యాచార కేసులో నిందితునికి 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష ,రూ 10000/-జరిమాన,బాధిత మైనర్ బాలికకు 7 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జిల్లా సెషన్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతికీలక తీర్పును వెలువరించారు.కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిదికిచెందిన మైనర్ బాలికను నిందితుడు కటుకురి అశోక్ (47 ) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలోనిందితుడిపై పోక్సో చట్టం కింద 2023 సంవత్సరం లో కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో మిషన్ పరివర్తన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 27,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా స్త్రీ,శిశు, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ గర్ల్స్ కాలేజ్ అల్ఫోర్స్ కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన డ్రగ్స్,గంజాయి, మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా



సోషల్ రెసిడెన్షియల్ గర్ల్స్ కాలేజ్ ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు డ్రగ్స్ వ్యసనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రధమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సిడిపిఓ మమత,సూపర్వైజర్లు కవిత రాణి, స్వరూప,నిర్మల సఖి ఉద్యోగిని శారద, కాలేజీ ఐసీపిఎస్ ఇండియా అన్నపూర్ణ, శ్రీకాంత్ ప్రిన్సిపల్ సునీత,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

కోరుట్ల,అక్టోబర్ 27 ప్రజాజ్యోతి

కోరుట్ల మున్సిపల్ కు 18 కోట్ల 70 లక్షల రూపాయల యుఐడిఎఫ్ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్



పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీలోని 33 వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులను వార్డుల అభివృద్ధి కోసం వినియోగించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వాన్ పాషా, జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, బలిజ రాజిరెడ్డి, బద్ది మురళి, ఏఆర్ అక్బర్, లక్ష్మణ్, నర్సయ్య, లక్ష్మణ్, వాసిద్, తెడ్డు, విజయ్, రాజు, శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, కటుకం దివాకర్, అశోక్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి..**
- **విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ..**
- **ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

తంగళ్ళపల్లి అక్టోబర్ 27:(ప్రజా జ్యోతి)

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ



తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.
విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు.
విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 27,ప్రజాజ్యోతి

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ కార్యక్రమంలో 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్



కుమార్.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డిమాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి మండల నాయకులు ఢిల్లీ రామారావు రవీందర్ రావు శేఖర్ గౌడ్ నారాయణ రావు మద్దెల ఆనంద్ ఆకుల తిరుపతి తిరుపతి మల్లేశం సంతోష్ మల్లేష్ మ్యకల శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోను ను పోలీసులు వెతికి అప్పగింత.




ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని దూమాల గ్రామానికి చెందిన నిమ్మల నరేష్ అనునతుడు తన ఇంటి వద్ద నుండి ఎల్లారెడ్డి పేటకు వస్తుండగా దారిలో తన మొబైల్ ఫోన్ పోగా, ఇట్టి ఫోన్ గురించి పోలీస్ స్టేషన్కు రాగా అట్టి మొబైల్ ఫోను ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి వెళ్లి బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ అయిన వి.సాయి విహార్ హోంగార్డ్ శంకర్ లు వెతికి బాధితుడికి అప్పగించినారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి బ్లూ కోల్ట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు.

# ఒంటరి బాలుడికి పలువురి అండ

చొప్పదండి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):

తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన చొప్పదండి మండలం రాగంపేట విద్యార్థి దీకొండ స్వాద్విన్ కుమార్ కు పలువురు అండగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన దీకొండ త్రిస్మా సాయి, రాగంపేట మాజీ



కార్యదర్శి శ్రీకాంత్ రు.2000 చొప్పున మొత్తం రు.4000 స్వాద్విన్ కుమార్ కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెంది కరీంనగర్ లో నివాసం ఉంటున్న దీకొండ రాజేశం మాట్లాడుతూ కుమార్ కు బుక్స్ , విద్యకు సంబంధించి ఏ అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సహాయం అందిస్తామని చెప్పారు. సోషల్ మీడియాలో పోస్ట్ ను చూసి స్పందించి తాము గ్రామానికి వచ్చామన్నారు.ఉద్యమ కవి, గాయకులు ,సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, దీకొండ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమార్ స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమణ సాయి, మాజీ వార్డు సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతి, కూటికల అంజనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చొప్పదండి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):

రైతుల పంటను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని, వారు పండించిన చివరి గింజ వరకు కొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చొప్పదండి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కోనేరుపల్లి, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ ,చిట్యాలపల్లి, దేశాయిపేట, మంగళపల్లి ,చాకుంట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



నిజానపురం చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్యగౌడ్, నాయకులు కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, నూనె చందు, మావురం రాములు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో మెడికల్ హెల్త్ క్యాంప్

ముస్తాబాద్: అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండలం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్, కాలేజ్ ఆవరణలో. సోమవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతుగల్ మండల వైద్యాధికారిణి డాక్టర్.అఫీజా ఆధ్వర్యం లో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు, మరియు ఎత్తుకు తగిన బరువు, జ్వరం, జలుబు, దగ్గు, కళ్ళ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.మరియు సీజనల్ వ్యాధులపై న్యూట్రిషన్ పౌష్టికాహారం లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారిణి డాక్టర్.అఫీజా హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ మరియు ఏ






# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

- మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు
- నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ -27 (ప్రజా జ్యోతి)

మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు.జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులుఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..
ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి..
ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తంగళ్ళపల్లి అక్టోబర్ 27:(ప్రజా జ్యోతి)

సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు,



మందుల నిలువపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.
రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు.
ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీ లో నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చంద్రిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్




నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు.దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ,పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్న వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు,మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు,వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ,ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై



విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా,కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని,తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్.సన్యాసయ్య, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గోపిశెట్టి సుస్మిత..

తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత మండల ప్రజా పరిషత్ అధికారి(ఎంపీడీవో)గా బాధ్యతలు చేపట్టారు. సోమవారం మహబూబాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఆమె తొలిసారిగా



బాధ్యతలు చేపట్టారు. ఈ మధుర క్షణాన్ని తన తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులు కళ్ళారా వీక్షించారు. తమ బిడ్డ చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాన్ని సంపాదించి బాధ్యతలు చేపట్టినది చూసి తల్లిదండ్రులకు నవ్వులతో కడుపు నిండిపోయింది. తొలుత ఆమె మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీసీఈవో డి. పురుషోత్తంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ పట్టణానికి చెందిన ఆడబిడ్డ మహబూబాబాద్ లో ఉన్నతాధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల తల్లిదండ్రుల ఆనందం వెలకట్టలేనిది.

## వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన అడపా అనిల్ చౌదరి..

తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు యడవల్లి వెంకట స్వామికి ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఆయనను సత్కరించారు. ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు కలిసి కొద్దిసేపు చర్చించుకున్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వనసమారాధన కార్యక్రమానికి హాజరు కావాలని ఏపీ డీసీపీని ఆహ్వానించిన కోడూరు వీరకృష్ణ..

తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

ఈనెల 16వ తేదీన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కుమ్మర కుల సంఘం వన సమారాధన ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఏపీ డీసీపీ సరితకు ఆ సంఘం ఆధ్వర్యంలో తల్లాడ



మండలానికి చెందిన కోడూరు వీరకృష్ణ ఆహ్వానం అందించారు. ఈ మేరకు సోమవారం విజయవాడలో డీసీపీకి ఆహ్వాన పత్రికను అందించారు. ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్యకు పత్రికను అందించి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కుమ్మర శాలివాహన ప్రజాపతి కుల సంఘం, కెవిస్పి యువజన టీం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

సత్తుపల్లి అక్టోబర్27(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి ఐద్వా డివిజన్ మహాసభ సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల భవనం నుండి కలుపుతారు సెంటర్ వరకు ర్యాలీ కళాభారతి వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొండపల్లి దుర్గాదేవి నగర్ లో జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకురాలు ఎన్ హైమావతి గారు చేశారు. ఈ సభలో అమరవీరులు మల్లు స్వరాజ్యం గారు,చిట్యాల ఐలమ్మ గారు,కొండపల్లి దుర్గాదేవి గారికి ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు అధ్యక్ష వర్గంగా పాకాల పాటి ఝాన్సీ, జాజిరి జ్యోతి వ్యవహరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వారాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి గారు మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారు మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నారు.ప్రతి ఒక్కరికి రెండు లక్షల డ్వాక్రా రుణం తీసుకోవడం జరుగుతుంది అలాగే 33 లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవని అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలో అందరికి అందుబాటులోనికి తీసుకురావాలని 33% రిజర్వేషన్ అమలు పరచాలని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని మహిళల పైన హింసకు కారణమైన మద్యాన్ని నిషేధించాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వలన మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు. కేరళలోని కుటుంబ శ్రీ పథకం కింద ప్రభుత్వమే మైక్రో ఫైనాన్స్ సంస్థల పైన చర్యలు తీసుకుంటుందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవాలన్నారు మహిళా హక్కుల సాధనకై మహిళలందరూ చైతన్యవంతంగా ఐక్యంగా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పద్మ జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఆరుగారంటీలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావి అమలు చేయడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళాభివృద్ధిని అణిచివేసి తిరోగ మనం వైపు తీసుకెళ్తుందని దాని వలన మహిళా హక్కులకు భంగం కలిగిస్తున్నారని అలాగే కులాల మధ్య మతాల మధ్య విభేదాలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను కాలా రాస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 21 మందితో నూతన డివిజన్ కమిటీ ఎన్నికయింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ సునీత,శిలం కరుణ, గుడిమెట్ల రజిత,తన్నీరు కృష్ణవేణి,చెరుకు రత్నకుమారి,మిట్టపల్లి నాగమణి,రాణి రుద్రమదేవి తదితరు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.




## నిధి ఆప్కే నికట్ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి - కొండపల్లి సునీల్

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):

ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రతి నెల 27వ తేదీన నిర్వహించే "నిధి ఆప్కే నికట్" ఈపీయఫ్ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ అకౌంట్స్ అధికారి కొండపల్లి సునీల్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ –

ఈపీయఫ్ సభ్యులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సమావేశాలు నిర్వహిస్తున్నామని,వాటిలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.చిన్నపాటి పొరపాట్లు,సవరణలు కూడా ఈ కార్యక్రమం ద్వారా సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు.

అదేవిధంగా,కేంద్ర ప్రభుత్వం ఈ ఆగస్టు నెలలో ప్రవేశపెట్టిన "ప్రధాన మంత్రి వికసిత్ భారత్ ఉద్యోగ యోజన" పథకాన్ని కూడా ప్రజలు,యజమానులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం, నైపుణ్యాభివృద్ధి చేయడం,సామాజిక దృఢతను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

పరిధిలో ఉన్న ఈపీయఫ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు,రిటైర్డ్ సిబ్బంది తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.




యజమానులు తమ ఎంప్లాయర్ పోర్టల్‌లో లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా సునీల్,కమిషనర్ సుజాతను మర్యాదపూర్వకంగా కలసి కార్పొరేషన్ కార్యక్రమంలో రమేష్ (సెక్షన్ సూపర్‌వైజర్),పాల్వంచ డివిజన్ మేనేజర్ లోగాని వెంకట సత్యనారాయణ,బరగడి దేవదానం, వెంపటి అరుణ్‌కుమార్,బి.సక్రం, యం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో ఘనంగా కార్తీకమాసోత్సవం



పాల్వంచ(రూరల్ ),అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):

కేశవాపురం–జగన్నాధపురం గ్రామాల్లోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో కార్తీకమాసం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో పంచామృతాభిషేకం,లక్ష బిల్వార్చన,హారతులు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై చైతన్యం - పాల్వంచ రూరల్‌లో అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల రూరల్ పరిధిలో పోలీసులు అర్ధరాత్రి సుదీర్ఘ వాహన తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐపీఎస్ ఆదేశాల మేరకు "చైతన్యం – డ్రగ్స్‌పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు.జాతీయ రహదారులపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి,అనుమానాస్పదంగా కనిపించిన




వాహనాలను నిలిపివేసి పరిశీలించారు.భద్రాద్రి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు.ఈ తనిఖీలలో డీఎస్పీ సతీష్‌కుమార్,సీఐ సతీష్‌కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్ట రాజ్యం

### - సమస్యలపై దృష్టి సారించని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య

భద్రాచలం టౌన్ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):

గ్రామపంచాయతీకి గత 11 సంవత్సరాలుగా పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం అయిపోయిందని, పంచాయతీ పరిధిలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, గ్రామపంచాయతీకి ఐఏఎస్ అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న సమస్యలపై దృష్టి సారించడంలో వైఫల్యం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సమరభేరి పాదయాత్రను ఆయన ఈరోజు ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలపై గ్రామ సభ నిర్వహించి నిధులు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా వున్న ఐటిడిఏ పిఓ సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.

అక్టోబర్ 31న సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి.

సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 31వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తులు తీసుకొని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీకి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని అన్నారు. కాలనీలలో అవసరమైన చోట డ్రైన్లు నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికి అనేక ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని అన్నారు. డ్రైన్లు, సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి బోర్లు, కల్వర్టులు, తదితర సమస్యలు పాదయాత్ర దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జగదీష్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి గిరిజన సంఘం అధ్యక్షులు సోయం జోగారావు

13వ ఎంపిటీసీ సిగ్మెంట్ పరిధిలోని జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీ ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం కోరుకు గత ఆరు నెలల క్రితం గోడలు కట్టి స్లాబు వెయ్యకుండా వదిలేసారని ఆ కల్వర్టు గోడలపై చెక్కబల్ల వేసుకొని కాలనీవాసులు భయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి







ఏర్పడిందని ఈ సమస్యపై పలు దఫాలుగా గ్రామపంచాయతీ ఈవో, స్పెషల్ ఆఫీసర్ పిఓకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. నిత్యం పిల్లలు, వృద్ధులు ఆ కల్వర్టుపై ఉన్న బల్లపై నడవడం వల్ల తీవ్రభయంతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు వేయకపోవడం కొత్తగా అవసరం ఉన్నచోట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో చిన్న వర్షానికి కాలనీ ముంపుకు గురవుతుందని ఈ విషయం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే జగదీష్ కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమస్యలపై సమరభేరి పాదయాత్ర కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు అంబోజి రత్నం, డి.కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎన్ నాగరాజు, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ,జి.నాగలక్ష్మి, ఎర్నాగుల నాగమణి, పి ముత్యాలరావు,జి. ఝాన్సీ, పుణ్యవతి, ఎస్కే అలేమా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఏ.జే గౌతమి, వై. పూర్ణిమ దేవి, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సున్నం ప్రవీణ్, కుంజ విజయ, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బేగం తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్. మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి.
- 30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

భద్రాచలం టౌన్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)

30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని. జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు 30 వ తారీఖు ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా విద్యా సంస్థలు సహకరించాలని వారు అన్నారు. విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీ లల్లా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వటానికి కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి యొక్క స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో 1200 కోట్లు ఫీజు రిమెంబర్స్ మెంట్స్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్. చేయగా 300 కోట్లు దసరాకి ఇస్తామని, మిగిలిన 300 కోట్లు దీపావళి కి ఇస్తామని, మిగిలిన 600 కోట్లు నవంబర్ మొదటివారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఈరోజు దాకా ఒక్క రూపాయి కూడా కాలేజీ యజమాన్యం ఖాతాలో పడింది లేదు. కావున 30వ తారీకు జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని. ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ మరియు ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ విద్యాసంస్థలు యూనివర్సిటీల రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో దేవా, సురేష్ కుమార్, అనిల్, కార్తీక్, శివకుమార్, ప్రభాకర్, అంజలి, దీపిక, నందిని తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదంతోనే ...

## యుఎన్ఓ వేదికపై భారతదేశ ప్రతినిధిగా మాట్లాడే అవకాశం దక్కింది పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల ,27,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదంతోనే తనకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రతినిధిగా మాట్లాడే అవకాశం దక్కిందని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తెలిపారు . ఇటీవల ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న అనుభవాలను, పెద్దపల్లి అభివృద్ధి పట్ల తాను చేపడుతున్న కార్యక్రమాలను అయన సోమవారం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ , 'ఆర్థిక వ్యవస్థ మరియు ప్రస్తుత సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించడం తనకు గౌరవంగా ఉందన్నారు .పెద్దపల్లి ప్రజల విశ్వాసం వల్ల నాకు ఈ వేదిక దక్కిందని, అందుకే ఆ అనుభవాలను, ఆ ఆలోచనలను నా ప్రజలతో పంచుకోవడం నా బాధ్యతగా భావిస్తున్నానని



అన్నారు. కాకా వెంకటస్వామి పెన్షన్ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని , జెనీవాలో ప్రసంగించారు కూడా అని, 40 ఏళ్ల తర్వాత మన తెలంగాణ నుంచి మళ్లీ నేను యుఎన్ఓ వేదికపై మాట్లాడడం తాను అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇటీవల దుబాయ్‌లోని ఇన్వెస్టర్లను కలసి, పెద్దపల్లి%-%మంచిర్యాల ప్రాంతాల్లో పెట్టుబడుల అవకాశాల గురించి వివరించి నట్లు తెలిపారు .ఇది మన యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ఒక సానుకూలమైన అడుగని ఎంపీ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌కు పోటీ చేసినప్పుడు నా ప్రధాన ఎజెండా " యువతకు ఉపాధి" అని ,ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకం పూర్తి చేసిందని, గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల ఫలితాలు వచ్చాయన్నారు .బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ 10 వేల మందికి పైగా యువతకు ఉపాధి కల్పించే మెగా జాబ్ మేళా నిర్వహించారని ఇది ఎంతో గొప్ప కార్యక్రమమని ,పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామికి సూచించానన్నారు. రామగుండం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు కోసం కృషి కొనసాగుతోందని, ఎన్ని అడ్డంకులు ఉన్నా, కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫిజిబిలిటీ రిపోర్ట్ సమర్పణ దశలో ఉందని, అలాగే ఆర్ఎఫ్‌సీఎల్ హెడ్‌ఆఫీస్‌ను రామగుండంకు మార్చడం ద్వారా యూరియా సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమన్నారు .రామగిరి ఖిల్లాను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు 5 కోట్ల నిధులతో రోప్‌వే ప్రాజెక్టు సహా అభివృద్ధి పనులు ప్రారంభం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీం తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

మొదటిపేజీ తరువాయి..

గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..



చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

# ఏటా మధుకర్ కుటుంబానికి బిజెపి పార్టీ ఉంటుంది

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మంచిర్యాల , 27,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా బిజెపి వేమనపల్లి



మండల కార్యకర్తలకు, కీ.,శే ఏటా మధుకర్ కుటుంబానికి బిజెపి పార్టీ ఎప్పుడు అండగానే ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మనోధైర్యాన్ని కలుగజేశారు . బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను సోమవారం ఆయన కార్యాలయం లో కీ.,శే శ్రీ ఏటా మధుకర్ గారి కుటుంబ సభ్యులు, బిజెపి వేమనపల్లి మండల కార్యకర్తలు, మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఏటా మధుకర్ ఆత్మలిహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, మధుకర్ కుటుంబ సభ్యులకు మరొక సారి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు .బిజెపి పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగానే ఉంటుందని, మీరు అధైర్య పడకండి ,ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి, అలాగే మీ జిల్లా అధ్యక్షుడు దృష్టికి కూడా తీసుకు వెళ్ళండని అన్నారు . వెంటనే స్పందించడానికి ఎల్లప్పుడూ తాము సిద్ధంగానే ఉంటామని , రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చనిపోయిన ఏటా మధుకర్ కేసు విషయంలో తప్పకుండా న్యాయం గెలుస్తుందని, దాని గురించి చింతించకండని, న్యాయం జరిగేంత వరకు పార్టీ తరఫున మీకు అండగానే ఉంటామని తెలిపారు, అలాగే బిజెపి వేమనపల్లి మండల కార్యకర్తలు రాజకీయ ఒత్తిళ్లకు భయపడవద్దని, మీకు పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుంది, బిజెపి కార్యకర్తలు ఎప్పుడైనా పోరాటానికే సిద్ధంగా ఉండాలన్నారు . కానీ కేసులకు భయపడకూడదని, ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని, మీకు ఎలాంటి సమస్య, ఆపద వచ్చిన నా దృష్టికి అలాగే జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లండని , వెంటనే స్పందిస్తామని కుటుంబ సభ్యులకు,



మండల బిజెపి కార్యకర్తలకు మనోధైర్యాన్ని కలుగజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి , వేమనపల్లి మండల సంరచన ప్రభారి రాపర్తి వెంకటేశ్వర్లు , బీజేవైఎం మండల అధ్యక్షుడు కంపెల అజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, కొప్పుల మధునయ్య, బిజెపి మండల నాయకులు బైరి వెంక గౌడ్, కొత్తూరీ పోచయ్య, ఏటా భీమయ్య, ఎస్టి మోర్చా అధ్యక్షులు కుర్మ లస్మయ్య, జంపం బుచ్చయ్య, కట్ల అనిల్, తిరుపతి, ఏటా వెంకటేష్, ఏటా రవికుమార్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రష్యా చమురు విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి

మొదటిపేజీ తరువాయి..

అనంతరం జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు సరఫరా గొలుసులు క్షీణిస్తున్నాయని, మరోవైపు ఇంధన మార్కెట్లు కుచించుకుపోతున్నాయని జైశంకర్ అన్నారు. మరోవైపు టెక్నాలజీ, సహజ వనరుల కోసం పోటీ వంటి కఠిన సమయాన్ని ప్రపంచం చూస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితుల కారణంగా ఇంధన వాణిజ్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో కొందరికి మాత్రమే నిబంధనలు వర్తింపజేయడం, ఇతరులకు నీతులు చెప్పేవారు వాటిని పాటించడం లేదంటూ పరోక్షంగా ట్రంప్ సర్కారుకు జైశంకర్ చురకలటించారు. అంతకుముందు మార్క్ రూబియోతో సమావేశమైన ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.




## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

మొదటిపేజీ తరువాయి..



జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## నేడు రైతునేస్తం కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ ) మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ఇతర వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరని సూచించారు.

## మద్దతు ధరలతో పంటల కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెసర, మినుము పంటలను వందశాతం వరకు, సోయాబీన్‌ను 50శాతం వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు మంత్రి తుమ్మల. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా ప్రైస్ సపోర్టు స్కీమ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మరోవైపు... ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. రోడ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద నేలపై ధాన్యం ఉంచవద్దని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లులకు తీసుకురావడానికి ముందు పత్తిలో తేమశాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతం చెక్ చేసుకోవాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమశాతం ఎక్కువ ఉన్నా పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వంపై తాము ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు నిన్న(ఆదివారం) లేఖ రాశామని గుర్తుచేశారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967